


మీ జీవితాన్ని ఒకసారి పరిశీలిం చుకోండి: మీరు ఎప్పటికీ గెలవలే రని అనుకున్న పరిస్థితులను అ ధిగమించలేదా? గత సంవత్సరం, అంతకు ముందు సంవత్సరం కూ డా మీరు ఆందోళన చెందారు, అ యినా ఇప్పుడు మీరు ఆత్మవిశ్వా సంతో ఉ న్నారు.కాబట్టి, సంఘట నలు మిమ్మల్ని ప్రభావితం చేయ లేవని గుర్తుంచుకోండి. విశ్వాసం ఉంచండి; అదే మీకు లభించిన అతిపెద్ద వరం.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ


www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 194 | శనివారం | 16 మే 2026 | పేజీలు : 04 వెల ₹5


# పెట్రో పెంపు






## లీటరుకు రూ.3 చొప్పున.. నాలుగేళ్ల తర్వాత పెరిగిన ధర

కిలోకు రూ.2 పెరిగిన సీఎన్‌జీ

అయినా తీవ్ర నష్టం: కంపెనీలు

ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం

ప్రధాని మోదీ తప్పునకు ప్రజల మూల్యం: రాహుల్ గాంధీ

04

దేశవ్యాప్తంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచారు. చమురు కంపెనీలు లీటరుకు రూ.3 చొప్పున ధరలను పెంచాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం నుంచే అమల్లోకి వచ్చాయి. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చమురు కంపెనీలు పేర్కొన్నాయి.

## విపక్షాల విమర్శనాస్త్రాలు

ఇక సైకిలే దిక్కన్న అఖిలేశ్ యాదవ్

## తప్పని పరిస్థితుల్లో ధరల పెంపు

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు

మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



03



## తాగునీటి భద్రతపై ప్రత్యేక నిశితదృష్టి


త్రాగు నీటి భద్రత పై ప్రత్యేక దృష్టి

నీటి లభ్యత పెరగడంతో పాటు వినియోగం పెరుగుతుంది

ఫ్లోరైడ్,నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రత్యేక దృష్టి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

02



## ఉద్యమకారులకు సముచిత స్థానం

కేశరావు ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు

# అప్పటివరకు సీఎం కుర్చీలోనే

## 2029లో రాహుల్‌ను ప్రధానిగా చూస్తాం

ఆ తర్వాత రాహుల్ ఇచ్చే కుర్చీలో కూర్చుంటా

కేంద్రంతో కలిసి రమ్మని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రధాని కోరారు

మైకుల ముందే మాట్లాడుకున్నాం.. రహస్యమేమీ లేదు

దేశంలో రేవంత్‌కు డిమాండ్ ఉంది.. రాష్ట్ర ప్రజలకిది గౌరవం

గాంధీ కుటుంబంతో చొరవ ఉన్నా.. గీత దాటి ప్రవర్తించను

అందర్నీ మెప్పించలేం.. 75శాతం మంది ఆమోదిస్తే చాలు: సీఎం

బండి సంజయ్.. తన కుమారుడ్ని పోలీసులకు అప్పగించాలి

సాయం చేయాలనుకుంటే పోక్సో కేసు పెట్టం కదా!: రేవంత్



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని వచ్చే ఎన్నికల్లో ప్రధానమంత్రిని చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థిగా రాహుల్‌గాంధీ పేరును ముందుగా ప్రకటించి.. తరువాత కూటమి పార్టీలను ఒప్పిస్తామని తెలిపారు. కూటమి తరఫున ఒక పాలసీ డాక్యుమెంట్‌ను తీసుకొచ్చి.. తీర్పు ఇవ్వాల్సిందిగా ప్రజలను కోరతామన్నారు. ఇక తెలంగాణలో ప్రజలు 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని అన్నారు. తాను 2034 వరకు ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజల కోసం పనిచేస్తానని, తరువాత సీఎం పదవిని వదిలేసి.. తర్వాతి తరానికి అవకాశం ఇస్తానని చెప్పారు. ఆపై రాహుల్‌గాంధీ ఇచ్చిన కుర్చీలో కూర్చుంటానని, దేశానికి సేవలందిస్తూ.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి శుక్రవారం

మిగతా 2 లో

## తెలంగాణ క్యాన్సర్‌పై అట్లాస్

సీఎం రేవంత్‌కు అందించిన నోరి

ఎంతో ఉపయుక్తమైన సమాచారమని కితాబు



# బండి భగీరథ్‌కు చుక్కెదురు

మధ్యంతర బెయిల్‌కు హైకోర్టు నో

ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేం

పిటిషన్‌పై అర్ధరాత్రి దాకా వాదోపవాదాలు

12 గంటలకు తీర్పు రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించిన న్యాయస్థానం

అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని భగీరథ్ న్యాయవాది విజ్ఞప్తి.. తోసిపుచ్చిన కోర్టు

బాధితురాలు మైనరే.. దర్యాప్తులో తెల్సింది

ప్రస్తుతం ఆమె వయసు 17 ఏళ్ల 3 నెలలే..

02



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌కు హైకోర్టులో ఎలాంటి తక్షణ ఊరట లభించలేదు. మైనర్ బాలికను లైంగికంగా వేధించినట్లు పేట్‌బషీరాబాద్ పోలీసులు నమోదు చేసిన పోక్సో కేసులో అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించడానికి హైకోర్టు నిరాకరించింది.

# సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర పక్రియ

జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం

గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు

పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



03

పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే పక్రియగా చేపట్టిందన్నారు.

## నీట్ పునఃనిర్వహణ తేదీ ఖరారు

జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు

వివరాలు వెల్లడించిన ఎన్‌టీఏ



04

## హడావిడిగా సర్ అమలు సరికాదు

02

తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి



# పాలమూరు ప్రాజెక్ట్‌పై పాదయాత్ర

ఆందోళనలకు సిద్ధం అవుతున్న నేతలు

నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర

మాజీమంత్రి శ్రీనివాసరెడ్డి వెల్లడి

03

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులు పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రైతాంగాన్ని, జిల్లా ప్రజలను ఆదుకోవాలనే సంకల్పంతో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

# అప్పటివరకు సీఎం కుర్చీలోనే

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో ఓ కార్యక్రమంలో మాట్లాడారు. గత పదేళ్లలో రాష్ట్రంలో గాడితప్పిన వ్యవస్థలను పట్టాలెక్కించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ప్రతి 15 రోజులకోసారి జిల్లా పర్యటనలకు వెళు తున్నామని, నిధుల సమీకరణకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. తాను జడ్పీటీసీగా ఉన్నప్పుడు ఏ ఇంట్లో ఉన్నానో.. ముఖ్యమంత్రి అయ్యాకా అదే ఇంట్లో ఉంటున్నానని చెప్పారు. పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకే నామినేటెడ్ పోస్టులు ఇస్తున్నామని తెలిపారు. చాకలి ఐలమ్మ కుటుంబం, శ్రీకాంతాచారి కుటుంబం, కోదండరాం, ఆకునూరి మురళి.. ఇలా అందరినీ గుర్తుపెట్టుకుని పదవులు ఇచ్చామన్నారు. ఎవరు అడ్డొచ్చినా మూసీ ప్రక్షాళన ఆగదని స్పష్టం చేశారు. డ్రగ్స్ తీసుకుంటే ఏ కీలుకు ఆ కీలు తీస్తామని హెచ్చరించారు.



### ఆనాటి సీఎం కేంద్రంతో కలిసి పనిచేయలేదు..

ప్రధానిగా మోదీ, తెలంగాణ సీఎంగా తాను అధికారిక కార్యక్రమంలోనే మాట్లాడుకున్నామని రేవంత్ అన్నారు. ఆనాటి సీఎం కేసీఆర్ ఏనాడూ కేంద్రంతో కలిసి పనిచేయలేదన్నారు. నిధుల కోసం తమతో కలిసిరావాలని ప్రధాని మోదీ అన్నారని, ప్రభుత్వాల సహకారం గురించి మాత్రమే చర్చ జరిగిందని తెలిపారు. కేంద్రంతో కలిసి రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రధాని కోరారని చెప్పారు. రాజకీయాల్లో తన కమిట్‌మెంట్ గురించి ప్రధానికితెలుసునన్నారు. తామిద్దరం మైకుల ముందే మాట్లాడుకున్నామని, తమ మధ్య రహస్యమేమీ లేదని స్పష్టం చేశారు. దేశంలో రేవంత్‌రెడ్డికి డిమాండ్ ఉందని, ఇది తెలంగాణ ప్రజలకు గౌరవమని చెప్పారు. తాను రాహుల్‌గాంధీ నాయకత్వంలో పనిచేస్తానన్నారు. సోనియా గాంధీ లేకపోతే వెయ్యేళ్లు అయినా తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదన్నారు. తాను కాంగ్రెస్‌లో చేరినప్పుడు పార్టీ అధికారంలో లేదని గుర్తు చేశారు. తన మనసుకు నచ్చినట్లు చేస్తాను తప్ప.. అవకాశవాదిగా మారనన్నారు. నిబద్ధతతో పార్టీలో చేరడం వల్లే గాంధీ కుటుంబం అవకాశం ఇచ్చిందన్నారు. ఆ కుటుంబంతో తనకు చొరవ ఉందని, అయినా.. గీత దాటి ప్రవర్తించనని స్పష్టం చేశారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని, ఆ పార్టీ అధినేత చంద్రబాబును ఇప్పటికీ గౌరవిస్తానని చెప్పారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉన్నా.. ప్రధాని కావాలన్న లక్ష్యం లేదన్నారు. వికారాబాద్‌లో జరిగిన సమావేశంలో రాహుల్‌గాంధీ ప్రధాని పదవి తీసుకోవాలని ప్రతిపాదన చేశానని రేవంత్ చెప్పారు.

### నిర్ణయాల్లో స్పష్టత ఉంటే పాజిటివ్ ఎనర్జీ..

కొందరు ఇతరుల వద్ద అధికారం ఉంటే.. దానిని దూరం చేయడానికి ప్రయత్నిస్తారని సీఎం రేవంత్ అన్నారు. అయితే అది జరగకపోతే మనిషిని కుంగదీస్తుందని, దాని వల్ల బలహీనమైపోతారని చెప్పారు. ప్రజాప్రతినిధిగా తన ఆలోచనల్లో స్పష్టత ఉంటుందన్నారు. "నా ఆలోచనపై కొందరికి భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. అందరినీ మెప్పించలేం. వంద శాతం ప్రజలను మెప్పించాలని కోరుకుంటే మనకు అసంతృప్తి వస్తుంది. 60 నుంచి 75 శాతం మంది మన ఆలోచనల్ని ఆమోదిస్తే దానిని అతిపెద్ద విజయంగా చెప్పుకోవచ్చు. మనకు అడ్డొచ్చిన వారిని తొలగించాలని చూస్తే.. పాజిటివ్ ఎనర్జీ అంతా అటే పోతుంది" అని రేవంత్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రజలు, పార్టీలు శాశ్వతం అని, ప్రభుత్వాలే మారుతుంటాయని అన్నారు. ప్రభుత్వాలు ఏర్పాటయ్యాక తాత్కాలిక సంక్షేమం, అభివృద్ధికి ప్రణాళికలు వేసుకుంటాయని, దీర్ఘకాలిక విజన్ లేకుండా పోతుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఒక ప్రణాళిక, భవిష్యత్తు పట్ల స్పష్టత ఉండాలని, కానీ.. దేశంలో ఇప్పటివరకు ఏ రాష్ట్రానికీ పూర్తి స్థాయి ప్రణాళిక లేదని వ్యాఖ్యానించారు. తాను ముఖ్యమంత్రి అయ్యేవరకు 17 ఏళ్లపాటు ప్రతిపక్షంలోనే ఉన్నానని, ప్రజా సమస్యలపైఅవగాహన ఉందని చెప్పారు. ప్రపంచ స్థాయి మేధావులు, కార్పొరేట్ దిగ్గజాలను తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగస్వాములను చేశామని వివరించారు. తన భవిష్యత్తును ప్రజలు నిర్ణయిస్తారు తప్ప.. ప్రతిపక్షం వాళ్లు కాదన్నారు.

### రియల్ ఎస్టేట్ ఆదాయం తగ్గలేదు..

ప్రపంచ వ్యాప్తంగా రకరకాల కారణాలతో రియల్ ఎస్టేట్ గ్రోత్ తగ్గిందని సీఎం అన్నారు. 2021 నుంచి ఏడేళ్లు తీసుకుంటే.. గతం కంటే ఆదాయం పెరిగింది తప్ప.. ఎక్కడా తగ్గలేదన్నారు. కొంత మంది సోషల్ మీడియాలో పెట్టుబడి పెట్టి.. వాళ్లే రాసి.. వాళ్లే చూసి.. వాళ్లే సంతోషిస్తున్నారని ఎద్దేవా చేశారు. వాళ్లు భ్రమల్లో ఉన్నారని, తాను వాస్తవంలో ఉంటానని చెప్పారు. ముఖ్యమంత్రి పదవి వారసత్వంగా వస్తుందని కొందరు కలలు కన్నారని వ్యాఖ్యానించారు. తన కోసం ఏదీ చేయనని, తన జీవితం చాలా సౌకర్యంగా ఉందని, వందశాతం సంతృప్తితో ఉన్నానని తెలిపారు. భవిష్యత్తు తరాల కోసం ఏదైనా చేయాలన్నదే తన ఆలోచన అన్నారు. బుర్రలేని వాళ్లు టెండర్లు, కాంట్రాక్టులు మాత్రమే చూస్తారని, టెండర్లు ఇచ్చి కమీషన్లు తీసుకునేవారి ఆలోచన వేరే ఉంటుందని వ్యాఖ్యానించారు. తన వద్దకు వచ్చి, 'నీకు ఇంత ఇస్తాం.. పని చేయి' అని చెప్పే ధైర్యం ఎవరూ చేయలేదన్నారు. రోజూ 18 గంటలు అధికారులతో సమీక్షలు చేస్తున్నానని, గత సీఎం 3 నెలలకోసారి సమీక్ష చేసేవారని తెలిపారు.

## తెలంగాణ క్యాన్సర్‌పై అట్లాస్

### సీఎం రేవంత్‌కు అందించిన నోరి

#### ఎంతో ఉపయుక్తమైన సమాచారమని సీఎం కితాబు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి క్యాన్సర్ అట్లాస్ ఆఫ్ తెలంగాణ ను అందజేసిన ప్రభుత్వ సలహాదారు , ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు నోరి దత్తాత్రేడు.. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చోంగ్తూ . పాల్గొన్నారు. తెలంగాణలో క్యాన్సర్ వ్యాధిపై సమగ్ర నివేదికను అందజేసిన నోరి దత్తాత్రేయుడిని అభినందించిన ముఖ్యమంత్రి. క్యాన్సర్‌పై పోరాటంలో నోరి దత్తాత్రేయుడు రూపొందించిన అట్లాస్ ఎంతో ఉపయోగకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటి కారణాలను అన్వేషించే అవకాశం ఈ నివేదిక ద్వారా లభిస్తుందన్నారు. నివేదికలో అందించిన డేటా ఆధారంగా క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో క్యాన్సర్ చికిత్సను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు.

## ఉద్యమకారులకు సముచిత స్థానం

### కేశరావు ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలు,త్యాగాలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం జీఓ ఆర్టీ నం.679 జారీ చేసింది. ఉద్యమంలో కొందరు ప్రాణత్యాగం చేయగా, మరికొందరు శారీరక వైకల్యానికి గురయ్యారు. పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపిన నేపథ్యంలో, వారి సేవలను అధికారికంగా గుర్తించాలనే చాలాకాలంగా ఉన్న డిమాండ్‌పై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కమిటీకి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి నియమితులయ్యారు. సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ సెక్రటరీ ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ముందుగా స్పష్టమైన ప్రమాణాలను రూపొందించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. ఆ ప్రమాణాల ఆధారంగా ఉ ద్యమకారుల జాబితాను సిద్ధం చేస్తుంది. అనంతరం వారికి ఎలాంటి గుర్తింపు, గౌరవం, సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. కమిటీ అవసరమైతే అధికారులను పిలిపించుకోవచ్చు. సమాచారం సేకరించవచ్చు. సమావేశాలు నిర్వహించవచ్చు. అవసరమైన ఇతర వ్యక్తులు, అధికారులను కూడా సంప్రదించవచ్చు. కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి వీలైనంత త్వరగా సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు కమిటీకి అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.

## హడావిడిగా సర్ అమలు సరికాదు

### సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృందం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ వల్లే బెంగాల్‌లో రాజకీయ సమీకరణలు మారాయన్నారు. గెలవాల్సిన పార్టీలు ఓడిపోయాయి. తెలంగాణలో వచ్చే రెండేళ్లలో ఎలాంటి ఎన్నికలు లేవు. ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదు. ఆ పక్రియను ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని ఇసిని కోరామని వెల్లడించారు.జనగణన పక్రియ ఇప్పటికే జరుగుతోంది. జనగణనతో పాటే ఎస్ఐఆర్ నిర్వహిస్తే సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. ఎస్ఐఆర్‌లో ఓటు తొలగిస్తే దరఖాస్తు చేసుకునే గడువు 3 నెలలకు పెంచాలన్నారు. ప్రత్యక్షంగా 3-4 సార్లు బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఈసీని కలిసిన వారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## బండి భగీరథ్‌కు చుక్కెదురు

### మధ్యంతర బెయిల్‌కు హైకోర్టు నో

### ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేం

### పిటిషన్‌పై అర్ధరాత్రి దాకా వాదోపవాదాలు

### 12 గంటలకు తీర్పు రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించిన న్యాయస్థానం

### అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని భగీరథ్ న్యాయవాది విజ్ఞప్తి.. తోసిపుచ్చిన కోర్టు

### బాధితురాలు మైనరే.. దర్యాప్తులో తెల్సింది

### ప్రస్తుతం ఆమె వయసు 17 ఏళ్ల 3 నెలలే..

### పుట్టిన తేదీ, పదో తరగతి సర్టిఫికెట్లను సమర్పించిన పీపీ పల్లె నాగేశ్వర్‌రావు

### సోషల్ మీడియాలో నాపై ఆరోపణలా ?

### జస్టిస్ టి.మాధవీదేవి అభ్యంతరం



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌కు హైకోర్టులో ఎలాంటి తక్షణ ఊరట లభించలేదు. మైనర్ బాలికను లైంగికంగా వేధించినట్లు పేట్‌బషీరాబాద్ పోలీసులు నమోదు చేసిన పోక్సో కేసులో అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించడానికి హైకోర్టు నిరాకరించింది. బండి భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు చేస్తున్నామని, ప్రస్తుత దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. ఈ నెల 21న (గురువారం) ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు వెలువరిస్తామని తెలిపింది. కనీసం ముందస్తు బెయిల్ పిటిషన్‌లో తీర్పు ఇచ్చేవరకు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని, పోలీసులకు అన్నివిధాలా సహకరించేందుకు సిద్ధమని భగీరథ్ తరఫు సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి చేసిన విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ దశలో ఇప్పటికిప్పుడు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. బండి భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ టి.మాధవీదేవి ధర్మాసనం శుక్రవారం అర్ధరాత్రి వరకు విచారణ చేపట్టి తీర్పు రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది. అంతకుముందు పిటిషనర్ భగీరథ్ తరఫున సీనియర్ న్యాయవాది, వైసీపీ ఎంపీ ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు కొనసాగించారు. 'వాస్తవానికి బాలిక తల్లిదండ్రులు అన్నిరకాలుగా న్యాయసలహా తీసుకున్న తర్వాత పూర్తిస్థాయి-ంలో న్యాయనిపుణల సలహా మేరకు పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలిస్తే అందులో పెనెట్రేటివ్ సెక్సువల్ అసాల్ట్‌కు సంబంధించిన ఘటనలు, ఆ సెక్షన్ పెట్టడానికి దారితీసిన పరిస్థితులు ఏవీ లేవు. ఆ తర్వాత దురుద్దేశంతో పోలీసులు పోక్సోలోని పెనెట్రేటివ్ సెక్సువల్ అసాల్ట్ సెక్షన్‌ను కొత్తగా చేర్చారు. వారిద్దరూ కలిసి తిరిగారు. వారు కలిసి ఉంటున్నట్లు.. రిలేషన్‌లో ఉంటున్నట్లు తల్లిదండ్రులకు తెలుసు. గతేడాది జరిగిన ఘటనలకు చాలా ఆలస్యంగా ఇప్పుడు ఫిర్యాదు చేశారు. పిటిషనర్ తండ్రి బండి సంజయ్ కేంద్ర మంత్రి కాబట్టి కేసును నీరుగారుస్తున్నారంటున్నారు. అసలు రాష్ట్రంలో అధికారంలో ప్రత్యర్థి పార్టీ ఉంది. శాంతిభద్రతలు, పోలీసు రాష్ట్రానికి సంబంధించిన అంశాలు. బాలిక తండ్రి చాలా ప్రభావవంతమైన వ్యక్తి. ఆయనతో పోలీసులు కుమ్మక్కై ఉండొచ్చు. రాష్ట్రంలో అధికారంలో లేని బండి సంజయ్ ఎలా ప్రభావం చూపగలరు? మొదట బెయి-ల్ వచ్చే చిన్న సెక్షన్లు ఉన్న ఎఫ్ఐఆర్‌లో కావాలనే పెద్ద సెక్షన్లు చేర్చారు. ఈ పరిస్థితుల్లో పిటిషనర్ ముందస్తు బెయి-ల్‌కు అర్హుడు. అరెస్ట్ చేస్తే పిటిషనర్‌కు తిరిగి పూడ్చుకోలేని విధంగా నష్టం జరుగుతుంది' అని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుల తరఫున స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదించారు. ' బాధితురాలు మైనర్ కాదు.. మేజర్ అన్న వాదనలో వాస్తవం లేదు. ఆమె పుట్టిన తేదీ ధ్రువీకరణ, పదో తరగతి మార్కుల మెమోను సీల్డ్ కవర్‌లో కోర్టు వారికి అందజేశాం. బాధితురాలు 2008లో పుట్టింది. ఈరోజు నాటికి ఆమె వయస్సు 17 సంవత్సరాల 3 నెలలు. దర్యాప్తు అధికారులు సమగ్ర వివరాలు సేకరించారు. బాధితురాలు స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాతే నేరంలో అసలు తీవ్ర ఎంత ఉందో తెలిసింది. అందుకే పెనెట్రేటివ్ సెక్సువల్ అసాల్ట్ సెక్షన్ చేర్చాం. ఎఫ్ఐఆర్ అనేది కేవలం ప్రాథమిక పత్రం మాత్రమే. అది ఎన్‌సైక్లోపీడియా కాదు.. దర్యాప్తులో అన్ని విషయాలు తేలుతాయి. ఇంత తీవ్రమైన కేసులో ముందస్తు బెయిల్, అరెస్ట్ నుంచి రక్షణ ఇవ్వరాదు' అని పల్లె నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. బాధితురాలి తరఫున సీనియర్ న్యాయవాది పప్పు నాగేశ్వర్‌రావు వాదిస్తూ, "బండి భగీరథ్ మరో నలుగురు అమ్మాయిలను వేధించాడు. త్వరలో వాళ్లు కూడా బయటకు వస్తారు.. కేసును తప్పుదోవ పట్టించేందుకు బండి సంజయ్ తన అధికార బలాన్ని ఉపయోగిస్తున్నారు. సంగప్ప అనే వ్యక్తి ద్వారా మధ్యవర్తిత్వం చేశారు. జనవరి 1న ఫాంహౌజ్‌లో బాధితురాలు నిద్రలేచేసరికి ఒంటిపై దుస్తులు లేవు. ఆమెకు పిటిషనర్ మద్యం తాగించాడు. పోక్సో కేసులో ఆలస్యం జరిగిందనే విషయానికి ప్రాధాన్యం లేదు. కరీంనగర్‌లో కౌంటర్ కేసు పెట్టే వరకు ఇక్కడి పోలీసులు వేచిచూశారు. ముఖ్యమంత్రి కేసును పర్యవేక్షించిన తర్వాతే పోలీసులు కదిలారు. భగీరథ్ మైనర్‌ను శారీరకంగా యూజ్ చేసుకున్నాడు. అతడిపై గతంలో రెండు ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయి. అతడేం మొదటిసారి నేరస్తుడు కాదు" అని పేర్కొన్నారు. అన్ని వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పును రిజర్వు చేసింది. కాగా, సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేయడంపై జస్టిస్ టి.మాధవీదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన భర్తకు పదవులు ఆఫర్ చేశారంటూ ఇష్టం వచ్చినట్లు రాస్తున్నారని, ఇలాంటి వాటికి తాను భయపడనని అన్నారు.

## హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

### రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ భాగస్వామ్యంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రిపోర్టులు, ప్రాజెక్టు అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలసి పనిచేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధి, ఇతర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుండి ముంబై, చెన్నై, బెంగళూరు ప్రధాన నగరాలకు అనుసంధానించే హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు వలన తెలంగాణ రైజింగ్ 2047 ఎకనామిక్ గ్రోత్ కారిడార్ గా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సి.ఎస్ పేర్కొన్నారు. దేశంలో వేగవంతమైన రవాణా వ్యవస్థకు హై స్పీడ్ రైలు ప్రాజెక్టు నిలుస్తుందని, ప్రజల భవిష్యత్ అవసరాలకు, పారిశ్రామిక, ఐటి, పర్యాటక రంగాలలో అభివృద్ధికి

ఈ ప్రాజెక్ట్ ఉపకరిస్తుందని సి.ఎస్ తెలిపారు. హైదరాబాద్, పూనే,ముంబై హై స్పీడ్ రైల్ మార్గానికి సంబంధించి డి.పి.ఆర్ సిద్ధం అయ్యిందని రైల్వే అధికారులు తెలిపారు. సూమారు 671 కి. మీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, తెలంగాణ రాష్ట్రంలో 93 కి. మీటర్ల మేరకు భూ సేకరణ అవసరం ఉంటుందని, అదేవిధంగా హైదరాబాద్ - బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ లో సూమారు 123 కి.మీటర్ల నిడివిలో భూసేకరణ అవసరమని, కోకాపేట, శంషాబాద్ ప్రాంతాలలో రైల్వే డిపోలకు కొంత భూసేకరణ చేయాలని అధికారులు పేర్కొన్నారు. వీటికి సంబంధించి రోడ్లు, భవనాల శాఖ, హెచ్.యం.డి.ఎ, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు కేంద్ర రైల్వే ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేసుకొని హై స్పీడ్ రైలు ప్రాజెక్ట్ కు సహకరించాలని సి.ఎస్ అన్నారు.

# సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం

**జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం**

**గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు**

**జాయింట్ సర్వే తో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం**

**పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే ప్రక్రియగా చేపట్టిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వని విధంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి తెలంగాణా ప్రభుత్వం దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులతో మంత్రిగారు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఖమ్మం ఇన్ ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు అనసూయ సీతక్క, కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్, పార్లమెంటు సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పి.బలరాం నాయక్, కడియం శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును విజయవంతంగా పూర్తి చేసి లక్షలాది పేద కుటుంబాల సొంత ఇంటి కలలను నెరవేర్చామని తెలిపారు. 3 లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల వరకు గ్రౌండింగ్ కాగా, ఇందులో ఇప్పటికే సుమారు 50 వేల గృహ ప్రవేశాలు కూడా జరిగాయని, అలాగే మరో రెండు లక్షలకు పైగా ఇండ్ల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయని మరో రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయగా , ఐటిడిఎ ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఇది ఇంతటితో ఆగిపోదని అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు మూడవ, నాలుగవ విడతలుగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇరవై వేల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామాల్లో ఆరువందలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లను నిర్మించిన వారి బిల్లులను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవాడు తాను నివశిస్తున్న పూరి గుడిసె స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే , తమ ల్యాండ్ అంటూ ఫారెస్ట్ అధికారులు గానీ, సింగరేణి యాజమాన్యం కానీ అడ్డుపడొద్దని చెప్పారు. ఇండ్ల బేస్ మెంట్ కోసం చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తే రెవెన్యూ, పోలీసు అడ్డు చెప్పకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి పేదల కోసం భూములను సేకరించి పట్టాలిచ్చారనీ , ఇందులో ఇంకా కొంత భూమి మిగిలే ఉందని దీనిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, రెవెన్యూ విభాగానికి సంబంధించి క్షేత్ర స్థాయిలోని స్థితిగతులపై ప్రజాప్రతినిధుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోడానికి, ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించే చర్యలు తీసుకునే క్రమంలోనే సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధుల సూచనలకు అనుగుణంగా వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇండ్ల 2 విడత కార్యక్రమంలో అవసరమైన మార్పులు చేర్పులు చేస్తామన్నారు. ÷ఖ్యంగా ఈ నెలాఖరుకల్లా వివిధ నిర్మాణ దశల్లో ఉన్న 2 బిహెచ్ కె ఇండ్లన్నిటికీ లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. ఈ విషయంలో ఎటువంటి రాజీ పడకుండా, పూర్తి పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకే లబ్ది చేకూరేలా చూడాలని స్పష్టం చేసారు. డబుల్ బెడ్ రూం కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలైన విద్యుత్, మంచినీరు, డ్రైనేజి వంటి వాటి పనులను వెంటనే పూర్తి చేయాలని, నిర్మాణంలో ఉన్న కాలనీల్లో టవర్ ను యూనిట్‌గా తీసుకుని , లబ్దిదారుల అసోసియేషన్ ల ద్వారా పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను వీలైనంత వరకు సమీప ప్రాంతాల్లోనే అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ÷ాష్ట్రంలో ప్రధానంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీభూములున్నాయని, రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య చాలా సరిహద్దు వివాదాలు ఉన్నాయని మంత్రి అన్నారు. రెండు విభాగాలు జాయింట్ సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. దీంతో పాటు పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్టు మధ్య కూడా వివాదాలు ఉన్నాయని ప్రభుత్వం ఇటీవల కొనుగోలు చేసిన రోవర్స్ తో సర్వే నిర్వహించి భూ వివాదాలకు ముగింపు పలకాలని ఆదేశించారు. సమావేశాల్లో హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతం, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి భద్రతపై ప్రత్యేక నిశితదృష్టి

**త్రాగు నీటి భద్రత పై ప్రత్యేక దృష్టి**

**నీటి లభ్యత పెరగడంతో పాటు వినియోగం పెరుగుతుంది**

**ఫ్లోరైడ్,నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రత్యేక దృష్టి**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** భూగర్భ జలాల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,గ్రౌండ్ వాటర్ డిపా÷-టం÷-మెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ ,డిప్యూటి డైరెక్టర్ పి.జ్యోతికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భూగర్భ జలాల సంరక్షణ అన్నది అత్యంత ప్రాధాన్యతంశమని ఈ విషయంలో రైతులకు ప్రత్యేక అవగాహన కలిగించెందుకు అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు. అదే సమయంలో నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడడంతో పాటు వృధా గా పోయే నీటిని నియత్రించేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

తెలంగాణా రాష్ట్రంలో భూగర్భ జలాల లభ్యత పెరుగుతున్నప్పటికీ అదే స్థాయిలో నీటి వినియోగం పెరుగుతున్నందున నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవా లని ఆయన అధికారులకు సూచించారు. 2024 తో పోల్చిచూసినపుడు 2025 లో జలాల వినియోగం 45.93 శాతం నుండి 46.86 శాతానికి పెరిగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. భూగర్భ జలాల సంరక్షణ అనేది ఒక ఉద్యమంలా ప్రజల్లోకి టిదుకెళ్లాలని నీటి సంరక్షణలో ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన అధికారులకు వివరించారు. అధికంగా భూగర్భ జలాల వినియోగం అవుతున్న ప్రాంతాలలో భవిష్యత్ అవసరాల దృష్ట్యా నియంత్రణ మీద దృష్టి సారించేయాలన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకునెందుకు గాను ఇంకుడుగుంటల నిర్మాణాన్ని ఇబ్బడిముబ్బడిగా ప్రోత్సాహించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పరిమాణాలని నిరంతరం గుర్తించేందుకు వీలుగా 1,771 ఫిజోమిటర్లను వినియోగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పైగా భూగర్భ జలాల నియంత్రణతో గ్రౌండ్ వాటర్ డిపా÷-టం÷-మెంట్ కు ఆదాయం లభిస్తుందన్నారు. పరిశ్రమలు, మైనింగ్ యూనిట్లు,అపార్టుమెంట్లు,ప్యాక్డ్ డ్రింకింగ్ వాటర్ యూనిట్లకు భూగర్భ జలాల వినియోగానికి అనుమతులు ఇవ్వడం ద్వారా వినియోగ చార్జీల రూపంలో 25.80 కోట్లు గడించినట్లు ఆయన తెలిపారు. జాతీయ హైడ్రాలోజి ప్రాజెక్టు అమలులో ఉత్తమ పనితీరు కనబర్చిన శాఖల్లో తెలంగాణా గ్రౌండ్ వాటర్ విభాగం ఒకటిగా గుర్తింపు పొందడం అభినందనీయమని, ఇకపై భూగర్భ జలాల నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కృత్రిమ మేధస్సు తో మరిన్ని సత్ఫాలితాలూ సాధించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అధిక వినియోగ ప్రాంతాల్లో భూగర్భ జలాల వినియోగంపై నియంత్రణలు కఠినతరం చేయడంతో పాటు, వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను మెరుగుపరచాలని, భూగర్భ జలాల వినియోగంపై శాఖల మధ్య సమన్వయంతో నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి భూగర్భ జలాల కమిటీల సమావేశాలను జిల్లా కలెక్టర్లు నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. భూగర్భ జలాల వినియోగం, రీచార్జ్ పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. తాజా భూగర్భ జలాల అంచనాల్లో అధిక వినియోగ ప్రాంతాలుగా గుర్తించిన గ్రామాల వివరాలను జిల్లా యంత్రాంగానికి అధికారికంగా పంపించి, అక్కడ కొత్త బోర్‌వెల్ తవ్వకాలు మరియు అదనపు భూగర్భ జలాల వినియోగాన్ని నియంత్రించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భూగర్భ జలాల ఒత్తిడి అధికంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలోనే ఎనిమిది మండలాలు అధిక వినియోగ కేటగిరీలో ఉన్నాయని వెల్లడించారు. ఇసుక తవ్వకాల అనుమతులకు ముందు భూగర్భ జలాల శాఖతో తప్పనిసరిగా సంప్రదింపులు జరపాల్సిన అవసరంపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. భూగర్భ జలాల మట్టాన్ని మెరుగుపరచడానికి భూగర్భ జలాల శాఖ, నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, పరిశ్రమల శాఖల మధ్య మరింత సమన్వయం అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# పాలమూరు ప్రాజెక్ట్‌పై పాదయాత్ర

**ఆందోళనలకు సిద్ధం అవుతున్న బిఆర్ఎస్ నేతలు**

**నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర**

**మాజీమంత్రి శ్రీనివాసరెడ్డి వెల్లడి**



**ప్రజా దీవెన, మహబూబ్‌నగర్ :** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులు పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రైతాంగాన్ని, జిల్లా ప్రజలను ఆదుకోవాలనే సంకల్పంతో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లా అత్యధికంగా వలస పోయిన జిల్లా. సాగునీరు ఇస్తే వలసలు తగ్గుతాయాని భావించి బీఆర్ఎస్ హయాంలో పాలమూరు ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసి 90 శాతం పనులు పూర్తి చేశాం. పది శాతం పనులు పూర్తి చేస్తే రైతులకు సాగునీరు అందుతుంది. కానీ ఇప్పటికి మోటార్లు ఆన్ చేయడం లేదు. పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయాలని నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని వెల్లడించారు. కేసీఆర్‌ను కలిసి పాదయాత్ర పై చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని, జూన్ నెలలోనే పాదయాత్ర ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, మర్రి జనార్థన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, బీఅర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, వాణి దేవి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఆంజనేయులు గౌడ్, వాల్య నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, ఇంతియాజ్, బీఆర్ఎస్ గద్వాల ఇన్‌ఛార్జ్ హనుమంతు నాయుడు తదితరులు పాల్గొన్నారు. పాలమూరు వ్యక్తి ముఖ్యమంత్రి అయి జిల్లాకు ఏమైనా చేస్తారని ఎక్కువ మంది ఓట్లు వేశారు. కానీ ఇప్పుడు పాశ్చతాపం పడుతున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి జిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగునిరు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. ప్రాజెక్ట్ ను సందర్శించి పనులు పూర్తి చేసేందుకు పాలకులు దృష్టి పెట్టాలని సూచించారు. కాళేశ్వరం మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా మంత్రులకు ప్రాజెక్టలపై అవగాహన లేదని దుయ్యబట్టారు. పాలమూరు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్షా చేయాలని, ప్రతిపక్ష పార్టీ నాయకుల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. ÷-రభుత్వం వ్యవసాయ రంగాన్ని విస్మరించిందని, ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. పండించిన పంట కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆరోపించా రు. పాలమూరు ప్రాజెక్ట్ మీద కనీసం రివ్యూ చేయకపోవ డం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి ప్రాజెక్ట్ ఆపాలని చూసినా 90 శాతం పనులు పూర్తి చేసి ఒక పంపును కేసీఆర్ ప్రారంభించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తిరిగి అధికారం లోకి వచ్చి ఉంటే 5 నెలల్లోనే పాలమూరును పూర్తి చేసే వాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే రిజర్వయర్లు నింపుకునేందుకు అవకాశం ఉండేదని, పాలమూరు ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు.

# జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

**రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ ఫుడ్ ఇండస్ట్రీ**

**దామోదరతో కలసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**

**త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అని వెల్లడి**




**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగర్‌పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహాలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్‌కి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. తొగర్‌పల్లిలో ఇంత పెద్ద పరిశ్రమ రావడానికి నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారిడార్‌లో ఓ ఇండస్ట్రీ నెలకొల్పుతామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబడులను ఆకర్శిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా తాము పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగినవిధంగా సెట్ అవుతుందని తెలిపారు. మెదక్ ప్రజలు చాలా అదృష్టవంతులని చెప్పుకొచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం సహకరించారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు కేంద్ర సంస్థలను తీసుకువచ్చామని జగ్గారెడ్డి తెలిపారు.

# పెట్రో పెంపు

## లీటరుకు రూ.3 చొప్పున.. నాలుగేళ్ల తర్వాత పెరిగిన ధర
## కిలోకు రూ.2 పెరిగిన సీఎన్‌జీ
## అయినా తీవ్ర నష్టం: కంపెనీలు
## ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం
## ప్రధాని మోదీ తప్పునకు ప్రజల మూల్యం: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, మే 15: దేశవ్యాప్తంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచారు. చమురు కంపెనీలు లీటరుకు రూ.3 చొప్పున ధరలను పెంచాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం నుంచే అమల్లోకి వచ్చాయి. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చమురు కంపెనీలు పేర్కొన్నాయి. ఢిల్లీలో లీటరు పెట్రోలు ధర రూ.94.77 ఉండగా అది రూ.97.77కు చేరింది. డీజిల్ ధర 87.67 ఉండగా రూ.90.67కు పెరిగింది. వివిధ రాష్ట్రాలు వసూలు చేస్తున్న వ్యాట్ ఆధారంగా ధరలు మారతాయి. దీని ప్రకారం తెలంగాణలో లీ టరు పెట్రోలుపై రూ.3.39; డీజిలుపై రూ.3.26 పెరగనున్నాయి. ఫలితంగా, ఇప్పటి వరకూ లీటరు పె ట్రోలు రూ.107.50 ఉన్న ధర తాజాగా రూ.110.89కి; రూ.95.70 ఉన్న లీటరు డీజిల్ ధర రూ.98.96కు చేరింది. అలాగే, విజయవాడలో రూ.109.76 ఉన్న లీటరు పెట్రోలు ధర 113.03 (పెంపు 3.29) రూపాయలకు చేరగా.. రూ.97.07 ఉన్న లీటరు డీజిల్ ధర రూ.100.22కు పెరిగింది. ఇక, సీఎన్‌జీ ధర కూడా కిలోకు రూ.2 చొప్పున పెరిగింది. ఢిల్లీలో కేజీ సీఎన్‌జీ రూ.79.09 కాగా, ముంబైలో రూ.84కు చేరింది. కాగా, గృహ వినియోగ ఎల్‌పీజీ సహా పీఎన్‌జీ ధరలు మాత్రం యథాతథంగా ఉన్నాయి.

### అత్యంత స్వల్ప ఊరటే: కంపెనీలు

పెట్రోలు, డీజిల్ ధరలను లీటరుకు రూ.3 చొప్పున పెంచినా.. తాము భారీస్థాయిలో నష్టాలు భరించాల్సి వస్తోందని చమురు కంపెనీలు చెబుతున్నాయి. లీటరు పెట్రోల్‌పై రూ.11, డీజిల్‌పై రూ.39 చొప్పున తమకు నష్టాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నాయి. ఐసీఆర్ఏ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత వశిష్ట్ మాట్లాడుతూ.. ధరల పెంపుతో కంపెనీలకు అత్యంత స్వల్ప ఊరట మాత్రమే లభిస్తుందన్నారు. గత పదేళ్లతో పోలిస్తే.. కంపెనీలకు రోజుకు సగటున రూ.500 కోట్ల మేరకు నష్టం వస్తోందని పేర్కొన్నారు. చమురు ధరలు నియంత్రణలోకి రాకపోతే.. మార్కెటింగ్ కంపెనీలు ధరలను మరోసారి సమీక్షించాల్సి ఉంటుందన్నారు.

### ఎన్నికలు ముగియగానే పెంపు

ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో చమురు రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దీంతో ముడి చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడి.. ధరలు 50శాతం మేరకు పెరిగాయి. అయినప్పటికీ ఆ భారాన్ని తామే భరిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం కొన్నాళ్ల కిందట పేర్కొంది. కానీ, కీలకమైన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన పదిరోజుల్లోనే ధరలను పెంచడం పట్ల రాజకీయ పక్షాలు విమర్శలు సంధిస్తున్నాయి. కాగా, 2022, మే తర్వాత దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగినా, 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు లీటరుకు రూ.2 చొప్పున తగ్గించారు. ఇక, 14కేజీల వంటగ్యాస్ సిలిండర్‌పై ఇప్పటికే రూ.60 చొప్పున పెంచిన విషయం తెలిసిందే. అయితే.. దీనిపైనా కంపెనీలకు రూ.674 చొప్పున నష్టం వస్తున్నట్టు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. కాగా, పెట్రోల్ ఎగుమతులపై వసూలు చేసే పన్నులను కేంద్రం ఒక్కసారిగా పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై ఏకంగా రూ.3 చొప్పున అదనపు పన్ను వసూలు చేస్తామని ప్రకటించింది. మరోపక్క, డీజిల్‌పై వసూలు చేసే పన్నును లీటరుకు రూ.23 నుంచి రూ.16.5కి తగ్గించింది.

### ద్రవ్యోల్బణంపై ప్రభావం

చమురు ధరల పెంపు ప్రభావం ద్రవ్యోల్బణంపై పడుతోందని వినియోగదారుల ధరల సూచీ(సీపీఐ) పేర్కొంది. గత మార్చిలో ద్రవ్యోల్బణం 3.40 శాతం ఉండగా ఏప్రిల్‌లో ఇది 3.48 శాతానికి చేరింది. హోల్‌సేల్ ధరల ద్రవ్యోల్బణం కూడా 42 నెలల గరిష్ఠానికి చేరి 8.3 శాతంగా కొనసాగుతున్నట్టు వివరించింది. చమురు ధరల పెంపుతో అన్ని రంగాలపైనా పరోక్ష ప్రభావం కనిపిస్తుందని పేర్కొంది.

### అసమర్థ పాలన: కాంగ్రెస్

దేశంలో చమురు ధరలు పెరగడంపై విపక్షాలు మండిపడ్డాయి. దీనివల్ల ద్రవ్యోల్బణం పెరిగి, ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని పలు నాయకులు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ స్పందిస్తూ.. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేసిన తప్పునకు ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికి రూ.3 షాకే తగిలిందని.. మిగిలిన 'వసూళ్లు' కూడా ఉంటాయన్నారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ.. నాయకత్వ సంక్షోభానికి, దూరదృష్టి లోపానికి ఈ ధరల పెంపు నిదర్శనమన్నారు. పెంచిన ధరలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డి. రాజా డిమాండ్ చేశారు.

# తప్పని పరిస్థితుల్లో ధరల పెంపు

## కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు

## మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మే15 :** పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్య మైందన్నారు. అంతేకానీ ఇది ప్రజల మీద భారం వేసేందుకు కాదన్నారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ.3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

# నీట్ పునఃనిర్వహణ తేదీ ఖరారు

## జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణకు తేదీ ఖరారు

## వివరాలు వెల్లడించిన ఎన్‌టీఏ

**న్యూఢిల్లీ :** ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష-యూజీని (నీట్-యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్నం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం.

# గతేడాది కూడా నీట్ ప్రశ్నాపత్రం లీక్

## లీక్ పేపర్లతో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు

## టెన్త్. ఇంటర్‌లో అత్తెసరు మార్కులు వచ్చినా నీట్‌లో హవా

## గతేడాది లీక్ ఆనవాళ్లపై దృష్టి సారించిన సీబీఐ

**న్యూఢిల్లీ :** నీట్ 2026 పరీక్ష పత్రం లీకేజీపై దృష్టిపెట్టిన అధికారులకు గతేడాది లీక్ ఆనవాళ్లు బయట పడుతున్నాయి. కీలక నిందితుడైన వికాస్ బివాల్ గతేడాది యశ్ యాదవ్ నుంచి నీట్ ప్రశ్నపత్రం కొనుగోలు చేసినట్లు సీబీఐ అనుమానిస్తుంది. దీంతో ఈ యేడాది కూడా యశ్ నుంచే వికాస్ ఈ పేపర్‌ను కొన్నాడు. ఈ వ్యవహారంలో యశ్ తండ్రి మంగిలాల్ బివాల్, అంకుల్ దినేశ్ బివాల్ హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వికాస్ అతడి సోదరిలు ప్రగతి, కజిన్స్ సానియా, గుంజన్, పలాక్‌లు కూడా గతేడాది వైద్యవిద్య సీట్లు పొందారు. వీరంతా కూడా లీకైన పేపర్ సాయంతోనే సీట్లు సాధించినట్లు తెలుస్తోంది. వికాస్‌కు పదో తరగతిలో 63శాతం, 12వ తరగతిలో 55శాతం మార్కులు వచ్చాయి. ఇక 2024లో నీట్ పరీక్ష రాస్తే కేవలం 720కి గాను 240తో సరిపెట్టుకొన్నాడు. సికార్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో 46 పరీక్షలు రాస్తే సగటున 384 మార్కులు వచ్చాయి. కానీ, 2025లో మాత్రం 85.11 పర్సెంటైల్‌తో గవర్నమెంట్ కాలేజీలో సీటు సాధించడం విశేషం. ఇక ఆయన సోదరి ప్రగతి 10వ తరగతిలో 69శాతం , 12వ తరగతిలో 91శాతం మార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 720కి 355 మార్కులే వచ్చాయి. కానీ, సికార్‌లోని కోచింగ్ సెంటర్‌లో 50 నమూనా పరీక్షలు రాస్తే మార్కులు ఏనాడు 320- 342 దాటలేదు. కానీ, 2025లో హఠాత్తుగా 92.53 పర్సంటైల్‌తో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. ఇక మరో కజిన్ సోనియాకు 10వ తరగతిలో 63?, 12వ తరగతిలో 89? మార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 320 మార్కులతో సరిపెట్టుకొంది. సికార్‌లోని కోచింగ్ సెంటర్‌లో 49 మాక్‌టెస్ట్‌లు రాస్తే 341-361 మధ్యే మార్కులు వచ్చాయి. అదే నీట్ పరీక్ష రాస్తే మాత్రం అలవోకగా 94.07 పర్సంటైల్‌తో ప్రభుత్వ కాలేజీలో సీటు పొందింది. ఇక పలాక్‌కు 10వ తరగతిలో 93శాతం, 12వ తరగతిలో 89 శాతంమార్కులు వచ్చాయి. 2024 నీట్‌లో 512 మార్కులు మాత్రమే సాధించింది. సికార్‌లోని కోచింగ్ సెంటర్లలో నిర్వహించిన 50 నమూనా పరీక్షల్లో ఆమెకు ఏనాడు 515-550 మార్కులు దాటలేదు. కానీ, 2025 నీట్‌లో 98.61 పర్సంటైల్‌తో జైపుర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఇప్పుడు అదే కుటుంబం లోని రిషి కోసం పేపర్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అతడు 10వ తరగతిలో 43శాతం, 12వ తరగతిలో గ్రేస్ మార్కులు 50శాతం సాధించాడు.

# బాబాయే కీచకుడయ్యాడు

## ఇంటికి వచ్చిన బాలికపై పలుమార్లు అత్యాచారం

## కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడి కోసం గాలింపు

**తిరుపతి :** కాపాడాల్సిన బాబాయే కీచకుడయ్యాడు. కన్న బిడ్డలా చూసుకోవాల్సిన బాలికపై కామంతో కన్నేశాడు. పర్సనల్ ఫోటోలను అడ్డుపెట్టుకుని.. సోషల్ మీడియాలో షేర్ చేస్తానంటూ బ్లాక్‌మెయిల్ చేసి దారుణానికి ఒడిగట్టాడు. తిరుపతిలో జరిగిన ఈ ఘోరం బాధితురాలి తల్లి ఫిర్యాదుతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్ట పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. కేసును తిరుపతి ఈస్ట్ పీఎస్‌కు బదిలీ చేశారు. నిందితుడు రామమూర్తిపై అత్యాచారంతో పాటు ఫోక్సో చట్టం కింద పోలీసులు వేట మొదలు పెట్టారు. సెలవులకని తన ఇంటికి వచ్చిన కూతురు వరుస అయ్యే బాలికపై కన్నేసి కామాంధుడిలా ప్రవర్తించాడు. హైదరాబాద్ కుత్బుల్లాపూర్ పరిధిలోని ప్రాంతానికి చెందిన 16 ఏళ్ల బాలిక ఇంటర్ చదువుతోంది. ఏప్రిల్ నెలలో వేసవి సెలవుల కోసం తిరుపతిలోని తన చిన్నమ్మ ఇంటికి వెళ్ళింది. అక్కడ పిన్ని భర్త రామమూర్తి బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. ఆమె ఫోన్లో ఉన్న కొన్ని వ్యక్తిగత ఫోటోలను చూసిన నిందితుడు.. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించాడు. ఈ ఫోటోలను అడ్డుపెట్టుకుని భయపెడుతూ బాధితురాలిపై రామమూర్తి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. ఇంటికి వెళ్ళిపోయినా ఫోటోలతో బ్లాక్‌మెయిల్ చేయడం మానలేదు. పరీక్షలు రాసేందుకు హైదరాబాద్ వచ్చిన బాలిక మానసికంగా కృంగిపోవడాన్ని గమనించిన తల్లి.. నిలదీయగా అసలు విషయం బయటపడింది. బాబాయే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని తెలిసి తల్లి షాక్ తిన్నది. వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు ఘటనా స్థలం తిరుపతి కావడంతో 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేశారు. అనంతరం కేసును తిరుపతి ఈస్ట్ పీఎస్‌కు బదిలీ చేశారు. తిరుపతి పోలీసులు నిందితుడు రామమూర్తిపై కఠిన సెక్షన్లు నమోదు చేశారు. బాధితురాలి శరీరంపై గాయాలు ఉండటంతో ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉండగా.. పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు.

# కేరళకు ముందస్తుగానే నైరుతి రాక

**న్యూఢిల్లీ :** ఈయేడు రుతుపవనాలు కాస్తా ముందుగానే రానున్నాయి. ఈ మేరకు దేశ ప్రజలకు వాతావరణ విభాగంచల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు మే 26న కేరళను తాకనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. కానీ ఈసారి ఐదు రోజుల ముందే కేరళను తాకే అవకాశం ఉన్నట్లు ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈసారి ఎల్‌నినో భయాలు ఉన్నాయి. తూర్పు, మధ్య పసిఫిక్ మహా సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రారంభమైందని ఇప్పటికే ఇన్‌కాయిస్ ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకు తటస్థ పరిస్థితులు ఉండగా తాజాగా ఎల్‌నినోగా మారిందని వెల్లడించింది. ప్రస్తుత మే నుంచి 2027 జనవరి వరకు ఈ పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది.

# తమిళనాడు సీఎం విజయ్ సంచలన నిర్ణయం

## మద్యం వయసు ప రిమితి 18 నుంచి 21ఏళ్లకు పెంపు

**ప్రజా దీవెన, చెన్నై:** తమిళనాడు ముఖ్యమంత్రి గా ప్రముఖ సినీ న టుడు విజయ్ బాధ్యతలు చేపట్టి న తర్వాత రాజకీయాల్లో 'దళపతి' విజయ్ తన మార్క్ పాలనతో దూ సుకుపోతున్నారు. కేవలం ప్రకటన లకే పరిమితం కాకుండా, సామాజి క మార్పు కోసం ఆయన తీసుకుం టున్న నిర్ణయాలు ఇప్పుడు చర్చో పచర్చలుగా కొనసాగుతూ ఆసక్తి నెలకొల్పాయి. తాజాగా మద్యం పాలసీపై సీఎం విజయ్ తీసుకున్న "బిగ్ డెసిషన్" వివరాలు ప్రకారం

మద్యం వయసు పరిమితిని 18 నుంచి 21 ఏళ్లకు పెంచుతూ తా జా నిర్ణయం తమిళనాడులో ఇప్ప టివరకు 18 ఏళ్లు నిండిన వారికి మద్యం విక్రయించే వెసులుబాటు ఉండేది. అయితే, యువత భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీ ఎం విజయ్ ఈ వయసు పరిమి తి ని 21 ఏళ్లకు పెంచుతూ సంచలన ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇకపై 21ఏళ్ల లోపు ఉన్న వారికి వైన్ షాపుల్లో మద్యం విక్ర యించరు గాక విక్రయించరు. అదే సమయంలో బార్‌లు, పబ్‌ల లోకి కూడా 21 ఏళ్లు నిండిన వారి కి మాత్రమే ప్రవేశం ఉంటుందని ప్ర భుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం తెలుస్తోంది.

### ఉన్నఫళంగా సూచిక బోర్డుల మార్పు

18 ఏళ్లు" అని ఉన్న పాత బోర్డుల స్థానంలో, "21 ఏళ్లు నిండిన వారికి మాత్రమే" అనే కొత్త హెచ్చరిక బో ర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చే యాలని ప్రభుత్వం స్పష్టం చేసిం ది. ఐడీ కార్డ్ ఉంటేనే 'మందు'.. లే దంటే 'నో' అంటూ కుండబద్దలు కొట్టినట్లు చెబుతోంది. వయసు వి షయంలో ఎటువంటి మోసాలకు తావులేకుండా ప్రభుత్వం కఠిన ని బంధనలను అమలులోకి తె చ్చిం ది. మద్యం కొనుగోలు చేసే సమ యం లో విక్రయదారులకు అనుమానం వస్తే, కస్టమర్లు తప్పనిసరిగా తమ వయసు ధృవీకరణ పత్రాన్ని చూ పించాల్సి ఉంటుంది. ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ కార్డ్ తదితర గుర్తింపు కార్డులతో 21 ఏ ళ్లు పైబడిన వారిని మాత్రమే అను మతించనున్నారు. ఇదిలా ఉండగా సామాజిక బాధ్య త దిశగా సీఎం విజయ్ అడుగులు వేస్తున్నారు. నిన్ననే రాష్ట్రవ్యాప్తం గా దేవాలయాలు, పాఠశాలలు, బస్టాండ్లకు సమీపంలో ఉన్న 717 మద్యం దుకాణాలను మూసి వే స్తూ విజయ్ సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆ నిర్ణయం తాలూకు వేడి తగ్గకముం దే, వయసు పరిమితిని పెంచుతూ తీసుకున్న ఈ నిర్ణయం సోషల్ మీ డియాలో వైరల్ అవుతోంది. తమిళనాడులో మద్యం విక్రయా లు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే (TAS MAC) జరుగుతాయి, కాబట్టి ఈ రూల్స్‌ను అతిక్రమిస్తే కఠిన చర్య లు తప్పవని సర్కార్ హెచ్చరించిం ది. మొత్తానికి తమిళనాడు సీఎం గా విజయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత పరిపాలనలో పెను మా ర్పులు చోటు చేసుకుంటున్నాయ ని రాజకీయ పరిశీలకులు భావిస్తు న్నారు.

# ఉన్నావ్ దోషి కుల్దీప్ సింగ్‌కు ఎదురుదెబ్బ

## ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు రద్దు చేసిన సుప్రీం

## మరోమారు పూర్తి విచారణ జరపాలని ఆదేశం



**న్యూఢిల్లీ :** ఉన్నావ్ అత్యాచారం కేసులో జీవితఖైదు పడిన భాజపా బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సెంగర్ జైలు శిక్షను నిలిపివేస్తూ గతంలో దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను.. తాజాగా అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై మరోసారి విచారణ జరపాలని హైకోర్టును సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. దిల్లీ హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా తనను దోషిగా తేల్చడం, యావజ్జీవ కారాగార శిక్ష విధించడంపై సెంగర్ వేసిన అప్పీల్‌ను రెండు నెలల్లోగా పరిష్కరించాలని హైకోర్టును ఆదేశించింది. ఒకవేళ దోషిగా తేల్చడంపై నిర్ణయం తీసుకోలేకపోతే.. యావజ్జీవ శిక్షను నిలిపివేయాలని కోరుతూ అతడు దాఖలు చేసిన పిటిషన్‌పైనైనా ఉత్తర్వులు ఇవ్వాలని తెలిపింది. ఈ కేసు అర్హతలపై తాము ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం లేదని, హైకోర్టు కొత్తగా విచారణ కొనసాగించవచ్చని పేర్కొంది. పోక్సో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఒక ఎమ్మెల్యేను ప్రభుత్వ ఉద్యోగిగా పరిగణించవచ్చా, లేదా అనే అంశాన్ని కూడా పునఃపరిశీలించాలని సీజేఐ హైకోర్టుకు సూచించారు. 2017లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడ్డారని కుల్దీప్ సింగ్ సెంగర్‌పై అభియోగాలు నమోదయ్యాయి. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు.. సెంగర్‌ను దోషిగా తేలుస్తూ జీవితఖైదు విధించింది. ఆ తర్వాత సుప్రీం ఆదేశాలతో ఈ కేసు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ట్రయల్ కోర్టు నుంచి దిల్లీ హైకోర్టుకు బదిలీ అయ్యింది. దీనిపై గతేడాది చివర్లో విచారణ జరిపిన దిల్లీ హైకోర్టు సెంగర్ శిక్షను నిలిపివేస్తూ తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పును బాధితురాలి తరఫు న్యాయవాదులు, సీబీఐ అధికారులు సుప్రీంలో సవాల్ చేశారు. దీనిపై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం.. సెంగర్ విడుదలపై స్టే విధించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# నల్లగొండ మహిళా డిగ్రీ కళాశాలలో కవులకు ఘన సన్మానం



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన విద్యా వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు ప్రభుత్వ మ హిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండ యందు పుస్తక ప్రదర్శన పుస్తక సమీక్ష, పుస్తక విరాళం, న ల్లగొండ ప్రాంతానికి చెందిన కవులు రచయితలకు సన్మాన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె శ్రీని వాసరాజు ఆధ్వర్యంలో కళాశాల గ్రంథపాలకుడు డాక్టర్ ఎస్ రాజా రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల లో పుస్తక ప్రదర్శన మరియు ఉత్త మ గ్రంథాలయ సందర్శకుల కళా శాల విద్యార్థులకు బహుమతి ప్ర ధానం చేయడం జరిగింది. ఈ సం దర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి కళాశా ల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గన్ శ్యా మ్ మాట్లాడుతూ విద్యా వారోత్స వాలలో ఇలాంటి కార్యక్రమాలు ని ర్వహించడం వల్ల గ్రంథాలయ ప్రా ముఖ్యత మరింత పెరుగుతుంద న, విద్యార్థులు పుస్తకాలతో స్నే హం చేయడం నేర్చుకొని తద్వారా సమాజ అభ్యున్నతికి రచయితల పాత్ర ఎంత ముఖ్యమో అర్థం చేసు కుంటారని తెలిపారు. నల్గొండ ప్రాంతానికి చెందిన కవు లు మరియు రచయితలు మేరెడ్డి రెడ్డి యాదగిరిరెడ్డి, బైరెడ్డి కృష్ణారె డ్డి, మునాస్ వెంకన్న, అంబటి వెం కన్న, భాను శ్రీ కొత్వాల్ తమ ర చించిన రచనల పుస్తకాలను క ళా శాల గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మేరె డ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ క వులు రచయితలు సాధారణ ప్రజ ల సమస్యలను తమకలంతో ప్ర పంచానికి తెలియజేస్తారని, వారి రచనలు సమాజంలో మార్పుకు దోహదపడతాయి అని తెలిపారు. అంబటి వెంకన్న మాట్లాడుతూ ర చయితలను గౌరవించడం ద్వారా మనం సాహిత్యానికి, సంస్కృతికి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని ఇది భవిష్యత్ తరాలకు సాహిత్య విలువలను తెలియజేసే మంచి అవకాశం అని తెలియజేశారు. మునాసు వెంకన్ మాట్లాడుతూ గ్రంథాలయాలను దేవాలయాలుగా భావించి, రచయి-ంతలను గౌరవించి నప్పుడే సమాజం సుసంపన్నం అ వుతుంది అని తెలియజేశారు. క ళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే శ్రీని వాసరాజు మాట్లాడుతూ కళాశాల విద్యా కమిషన్ ఆదేశాల మేరకు ఈ వారవత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ఈరోజు గ్రంథాలయ శాఖ తరపున పుస్తక ప్రదర్శన పుస్తక విరాళం పు స్తక సమీక్ష నూతన పుస్తకాల ఆవి ష్కరణ చేయడం జరిగిందని తెలి పారు. సందర్భంగా కళాశాల గ్రంథాల య శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎస్ రాజారామ్ రచించిన నూతన పు స్తక ఆవిష్కరణ కూడా చేశారు. క ళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాప కులు డాక్టర్ ఎస్ రాజారామ్ మా ట్లాడుతూ విద్య అనేది సమాజ అ భివృద్ధికి మూలాధారం అని, పుస్త కాలు జ్ఞానానికి నిలయాలు అయి తే రచయితలు ఆ జ్ఞానాన్ని సమా జానికి అందించే దీపస్తంభాలు అని తెలిపారు. విద్యా వారోత్సవాల సం దర్భంగా గ్రంథాలయంలో కవులు రచయితలకు సన్మానం నిర్వహిం చడం అనేది ఎంతో గొప్ప కార్యక్ర మం అని, ఇది రచయితల సేవల ను గౌరవించడం మాత్రమే కాకుం డా విద్యార్థుల్లో పఠనాభిరుచిని పెంపొందించే ఒక ఉత్తమ కార్య క్రమం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అ ధ్యా పకులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ మల్లేశ్వరి ప్రొఫెసర్ అరవింద, డా క్టర్ వసంత, డాక్టర్ దయానంద్, డాక్టర్ సరిత, డాక్టర్ సునీత, రామ్ రెడ్డి మల్లికార్జున్ శంకర్ తదితరు లు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వెంటనే వెనకకు తీసుకోవాలి



**శాలిగౌరారం :** పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ద్వారా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడిపై భారం పడుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, శాలిగౌరారం మండలం మాదారం గ్రామానికి చెందిన మామిడి సర్వయ్య మండిపడ్డారు. వెంటనే ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ ప్రజలకు పొదుపు మంత్రం వల్లిస్తూనే మరోవైపు ప్రజలపై భారం మోపే విధంగా పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు 3 రూపాయలు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పర్మిషన్ లేకుండా పెట్రోలియం కంపెనీలు ఎన్నడైనా రేట్లు పెంచినాయా అని ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వలన నిత్యావసర సరుకులతో పాటు రవాణా రంగం పూర్తిగా ప్రజలపై భారం మోపే అవకాశం ఉ ందన్నారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే పరిస్థితి తెచ్చిందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజలపై భారం పడకుండా ధరలు తగ్గించాలని, ఆ నష్ట నివారణ కోసం ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని సూచించారు.

# గ్రామ గ్రామాన కామ్రేడ్ మారోజు వీరన్న వర్ధంతి సభలు: బీసీపీ పిలుపు



**శాలిగౌరారం :** కుల వర్గ నిర్మూలన పోరు బాటలో అమరులైన కామ్రేడ్ మారోజు వీరన్నతో పాటు 150 మంది కామ్రేడ్స్ వర్ధంతి సభలను అమరుల వారోత్సవ సభలుగా గ్రామ గ్రామాన జరుపుకోవాలని బహుజన కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది. శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామంలోని పీడీఎస్‌యూ మాజీ రాష్ట్ర కార్యదర్శి నల్ల జగదీష్ విగ్రహం వద్ద గురువారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీపీ నల్లగొండ జిల్లా నాయకులు బొల్లి కొండ లింగయ్య యాదవ్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమ నిర్మాత మారోజు వీరన్న కుల నిర్మూలనకు కుల అస్తిత్వ ఉద్యమాలను, వర్గ నిర్మూలనకు వర్గ సంఘాలను నిర్మించి రెండింటినీ ఏకతాటిపై నడిపారన్నారు. 'మా తండాలో మా రాజ్యం' నినాదంతో మొదలై 'తెలంగాణలో మేమెంతమందిమో మాకంత వాటా' అనే నినాదంతో తెలంగాణ మహాసభను స్థాపించి చైతన్యం నింపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన మహాసభ జిల్లా కన్వీనర్ చెట్టుపల్లి కాశి రామ్ మాదిగ, బీసీఆర్ఎస్ జిల్లా నాయకులు గుత్తా వెంకట్ రెడ్డి, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి రవి, బూరుగు సత్తయ్య, గ్రామ నాయకులు అక్కినపల్లి శ్రీరాములు, మూసి ప్రాజెక్టు మాజీ చైర్మన్ సాధుర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంపై ప్రతీ ఒక్కరూ మక్కువ పెంచుకోవాలి



**శాలిగౌరారం :** ప్రతీ ఒక్కరూ పుస్తక పఠనం పై మక్కువ పెంచుకొని జ్ఞానం సంపాదించుకోవాలని శాలిగౌరారం మండల విద్యాశాఖ అధికారి మందుల సైదులు కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా శాలిగౌరారం శాఖా గ్రంథాలయంలో బుధవారం లైబ్రరీ డే, పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, యువత పాల్గొని వివిధ రకాల పుస్తకాలను తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన ఎంఈఓ మందుల సైదులు మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రాముఖ్యత, పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలపై గ్రంథాలయ అవగాహన కల్పించారు. విద్యా వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయానికి కొత్త సభ్యత్వాలు నమోదు చేసుకునేలా విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో శాలిగౌరారం జడ్పి స్కూల్ హెచ్ ఎం కోట మల్లయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కోనేటి కృష్ణ, అంగన్వాడీ టీచర్లు టేకుల సంధ్య, ఆకవరం కరుణ,ఉపాధ్యాయులు ఫజల్ పాషా గ్రంథాలయ సిబ్బంది తాందారి నరేష్ విద్యార్థులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేడు శాలిగౌరారంలో మత్స్య సహకార సంఘం ఎన్నికలు

## ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు.

**శాలిగౌరారం :** శాలిగౌరారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు శనివారం స్థానిక జడ్పీహెచ్‌ఎస్‌లో జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి ఎన్. మురళి తెలిపారు. మొత్తం 9 డైరెక్టర్ల పదవులకు 16 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 662 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు ఓట్ల లెక్కింపు చేపడతామని ఆయన వెల్లడించారు. పోటీలో ఉన్న అభ్యర్థులు: వెంపటి సైదులు, గంధసిరి విజయకుమార్, చింతకాయల అంజయ్య, తెడ్ల బిక్షమయ్య, పడాల నారాయణ, పడాల యాదగిరి, పడాల రాజు, పడాల రాములు, పడాల వెంకన్న, పడాల సైదులు, పర్రె శంకర్, బాకీ దానయ్య, భైరబోయిన వెంకన్న, బొల్లేపల్లి నాగరాజు, వెంపటి మైసయ్య, వెంపటి యాదగిరి. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, సహకరించాలని ఎన్నికల అధికారి మురళి కోరారు. శనివారం పోలింగ్ జరిగే జడ్పీ స్కూల్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని శాలిగౌరారం ఎస్ఐ సైదులు తెలిపారు.

# వరి కొయ్యలను కాల్చవద్దు

## అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు



**ప్రజా దీవెన,కోదాడ :** వరి కొయ్యలను కాల్చడం వలన భూసారం దెబ్బతింటుందని కాపుగల్లు పాక్స్ చైర్మన్ నంబూరి సూర్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలో వరి కొయ్యలను కాల్చడం వలన కలిగే అనర్థాలను రైతులకు వ్యవసాయ అధికారులు, శాస్రవేతలతో కలిసి రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ . వరి కోయ్యలు కాల్చడం వలన సేంద్రియ పదార్థాలు, నత్రజని, భాస్వరం, పొటాషియం, జింకు, సల్ఫర్ తగ్గిపోతాయని, దీనివలన భూసారం దెబ్బతింటుందని, కాల్చడం వలన పొగ ద్వారా శ్వాస కోస సంబంధ వ్యాధులు వస్తాయని, వాతావరణ కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. కాల్చకుండా పొలంలోనే కలియ దున్నాలన్నారు. కాలబెట్టడం వలన భూమి గట్టిపడి నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం తగ్గిపడుతుందని, తద్వారా పంటలలో తేమ అందక దిగుబడులైన ప్రభావం చూపుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రశాంతి, వ్యవసాయ శాస్త్రవేత్తలు రజనీకాంత్,శ్రీనివాసరావు,మండల వ్యవసాయ అధికారి పాలెం రజని ఏఈవోలు ఝాన్సీ, సల్మా,రైతులు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో యువకుని మృతి



**ప్రజా దీవెన,కోదాడ :** రూరల్ పోలీస్ స్టేషన్ పరిది గణపవరం గ్రామ శివారులో యువకుని మృతుదేహం పడి ఉన్నదని సమాచారం కోదాడ రూరల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని పరిశీలించారు. మృతుడు గణపవరం గ్రామానికి చెందిన బల్గూరి గణేష్ గా గుర్తించారు యువకుని హత్య జరిగిన సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి తో కలిసి పరిశీలించారు. మృతుని యొక్క వివరాలను స్థానికులను, పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. హత్య గల కారణాలను ఛేదించి నేరానికి పాల్పడ్డ వారిని త్వరితగతిన పట్టుకోవాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పి తెలిపినారు. ఘటన స్థలంలో క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీం, డాగ్ స్క్వాడ్ టీం సిబ్బంది ఘటనాస్థలంలో ఆధారాలను సేకరించారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేసి త్వరితగతిన కేసు ఛేదించి నేరస్థులను పట్టుకుంటాం అని ఎస్పి నరసింహతెలిపినారు. ఎస్పి వెంట కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నవీన్, ఎస్ఐ లు నవీన్, పరమేష్, గోపాల్, క్లూస్ టీమ్ సిబ్బంది ఉన్నారు.

# కోదాడ లో నూతన పోస్ట్ ఆఫీస్ భవన నిర్మాణం చేయాలంటూ మంత్రికి వినతిపత్రం



**ప్రజా దీవెన,కోదాడ:** శుక్రవారం గుంటూరులోని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయంలో భావన నిర్మాణ సాధన కమిటీ సభ్యులు కేంద్రమంత్రి ను కలసి వినతిపత్రం అందజేశారు ఇ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. భవన నిర్మాణ సాధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ. పోస్టల్ సర్వీసులో అధునాతన సేవలను ప్రజలు వినియోగించుకునేందుకు పక్కా భవనం అవసరమని 30 ఏళ్ల నుండి అద్దె భవనాలలో పోస్ట్ ఆఫీస్ కొనసాగుతూ ఉండటం వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని మంత్రికి సభ్యులు వివరించారు. ఈ మేరకు పట్టణ జనాభా, ప్రజల అవసరాలు పోస్టల్ సర్వీసులు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయోమంత్రి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కమిటీ కన్వీనర్ గంధం బంగారు రావెళ్ల సీతారామయ్య డాక్టర్ జాస్తి సుబ్బారావు ముత్తవరపు పాండురంగారావు వేమూరి సురేష్ లు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# దొడ్డి కొమరయ్య సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజా దీవెన, కోదాడ :** పట్టణంలో అంబేద్కర్ విగ్రహ శుక్రవారం దొడ్డి కొమరయ్య సినిమా వాల్ వాల్ పోస్టర్ ను సినిమా నిర్మాణ కమిటీ చైర్మన్, సహనిర్మాత అంకతి అనసూర్య ఆధ్వర్యంలో పందిరి నాగిరెడ్డి చేతుల మీదిగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమ-రయ్య సినిమా నిర్మాణంలోకి కోదాడ పట్టణం నుండి అంకతి అనసూర్య ఆధ్వర్యంలో 30 మంది సహనిర్మాతలుగా చేరడం ఎంతో హర్షించదగ్గ విషయం అని అన్నారు. అలాగే అనసూయ మాట్లాడుతూ ఇప్పటికైనా తెలంగాణ వీరుల చరిత్రలు బయటికి రావాలి అని అన్నారు. దొడ్డి కొమరయ్య సినిమా దర్శకులు ఎం సేనాపతి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమాని వెయ్యి మంది సహనిర్మాతలతో నిర్మిస్తున్నామని జిల్లాకి 26 మందిని దొడ్డి కొమరయ్య సినిమా లోకి తీసుకొని తెలంగాణ చరిత్రను తెలంగాణ ప్రజలే చెప్పాలి అన్న ఆలోచనతో దొడ్డి కొమరయ్య సినిమాని నిర్మిస్తున్నామని అన్నారు. అనంతరం కోదాడ పట్టణం నుండి దొడ్డి కొమరయ్య సినిమాలోకి సహనిర్మాతులుగా వచ్చిన వారికి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సినిమా సహనిర్మాతలు రాయపూడిచిన్ని , ఈర్ల శ్రీనివాస్ రెడ్డి, చప్పిడి సావిత్రి, సేకు శ్రీనివాసరావు, డాక్టర్ కోదాటి గురవయ్య, సుంకార పుల్లారావు, మహమ్మద్ మజహార్, రావూరి భవాని, కోట తిరుపతయ్య, రాపర్తి రామ నరసయ్య, బుడిగం ఝాన్సీ, పాలూరి సత్యనారాయణ, తాడూరి ప్రకాష్, మోర్తాల రోషి రెడ్డి, సుందరి రాజ్యం, చిత్తలూరి శ్రీయాన్, బుడిగం లాస్య శ్రీ, పోయిల తేరేజమ్మ, కల్లూరి సుజాత, షేక్ అబ్దుల్ రెహమాన్, ఎలమందల జగదీష్, రావల శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలి



**ప్రజా దీవెన, నల్లగొండ:** ధాన్యం కొనుగోళ్లను మరింత ముమ్మరం చేసేందుకు మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రభుత్వం ప్రాధామ్య పథకాలపై సమీక్షించారు. ప్రభుత్వ పథకాల లక్ష్యాల సాధనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం చేసేందుకు గాను మండలాల ప్రత్యేక అధికారులు మండలాలకు వెళ్లి ధాన్యం కొనుగోళ్లు ఎక్కువగా పెండింగ్ ఉన్న కేంద్రాలను సందర్శించి కారణాలను విశ్లేషించాలని, లారీలు, హమాలీల కొరత ఉన్నట్లయితే వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నూటికి నూరు శాతం గ్రౌండింగ్ చేయాలని, గ్రౌండింగ్ కాని వాటిని రద్దుచేసి కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని చెప్పారు. ఎల్-3 నుండి ఎల్-1 కు వచ్చే కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జూన్ 2న నిర్వహించనున్న లక్ష గృహప్రవేశాల కార్యక్రమానికి జిల్లాకు 6 వేల ఇళ్ల లక్ష్యం కేటాయించబడిందని, నిర్దేశించిన సమయానికి ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మీటర్లు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, టాయిలెట్లు తదితర మౌలిక వసతులను పూర్తిచేయాలని తెలిపారు. ఎన్ఆర్‌జీఎస్ నిధులతో చేపడుతున్న పనులపై మండలాల వారీగా లేబర్ రిపోర్టులు సేకరించాలని ,జీపీ భవనాలు, వీవో భవనాలు, సీసీ రోడ్లు, స్కూల్ కాంపౌండ్ వాల్స్, అగ్రికల్చర్ గోదాములు, ఫుడ్ కోర్ట్ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జీవో నెంబర్ 32 ప్రకారం ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో ఉద్యోగులకు అవకాశం కల్పించాలని , బదిలీలలో ఎలాంటి సమస్యలకు అవకాశం ఇవ్వకుండా బదిలీల ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు నెలలో కనీసం 15 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు త్వరితగతిన అమలయ్యేలా పర్యవేక్షించాలని చెప్పారు. కాగా ప్రభుత్వ కార్యాలయాల పనులు మరింత వేగంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఏఐ టూల్స్ ను ఎలా వినియోగించుకోవాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి రెవిన్యూ అదన పు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధి కారి శేఖర్ రెడ్డి ,జిల్లా అధికా రులు హాజరయ్యారు.



# ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లాలో వేసవి కాలంలో ఐస్ వినియోగం పెరుగుతున్న నేపథ్యం లో జిల్లా ఆహార భద్రత అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్లలో పరిశుభ్రత, శానిటరీ పరిస్థితులు, ఆహార భద్రత ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీల్లో పలు యూనిట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం-2006 ప్రకారం అవసరమైన ఆహార లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఐస్ను నేరుగా ఆహార పదార్థంగా ఉపయోగించకపోయినా, చేపలు, పండ్లు, మాంసం వంటి ఆహార పదార్థాలతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉండేందున ఆహార భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే బాహ్య వినియోగం కోసం మాత్రమే అనే బోర్డులు ప్రదర్శించకపోవడం, ఆర్వో ప్లాంట్లలో యూవీ ట్రీట్మెంట్ వ్యవస్థ లేకపోవడం, ఆర్వో నీటి నిర్వహణ రిజిస్టర్లు, ఐస్ సరఫరా వివరాలు, ఉత్పత్తి రికార్డులు నిర్వహించకపోవడం గుర్తించారు. నీటి నాణ్యత పరీక్ష నివేదికలు, మైక్రోబయోలాజికల్ టెస్ట్ రిపోర్టులు కూడా చూపించలేకపోయినట్లు తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం-2006 ప్రకారం నిర్దిష్ట కాల వ్యవధిలో మైక్రోబయోలాజికల్ పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి అని అధికారులు సూచించారు. భవిష్యత్తులో నిబంధనలు ఉల్లంఘిస్తేచట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రకాశం బజార్లోని సఫా చికెన్ సెంటర్ నుండి ఈచూరి గార్డెన్ ఫంక్షన్ హాల్కు ఎలాంటి పత్రాలు లేకుండా ఆటోలో తరలిస్తున్న సుమారు 200కిలోల చికెన్ను అధికారులు అడ్డుకుని తనిఖీ చేశారు. అనంతరం అది ఫంక్షన్ హాల్ కు తరలిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో నిర్వాహకులకు అవగాహన కల్పించి వదిలివేశారు. ఇకముందు ఫుడ్ లైసెన్స్, సంబంధిత పత్రాలతోనే మాంసం రవాణా చేయాలని సూచించారు.

# రాష్ట్రవ్యాప్త మాక్ డ్రిల్‌కు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలి

## నల్లగొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



**ప్రజా దీవెన, నల్లగొండ:** వరదలు, అడవి మంటలు (చిచ్చు) మరియు పారిశ్రామిక ప్రమాదాల సమయంలో అత్య వసర ప్రతిస్పందన, వ్యవస్థలను బలోపేతం చేయడం మరియు సంసిద్ధతను అంచనా వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18 న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త మాక్ డ్రిల్ కు జిల్లా అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ ఆదేశించారు. వరదలు, అడవి మంటలు మరియు పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొనే సంసిద్ధత పై ఈ నెల 18 న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న మాక్ డ్రిల్స్ (నమూనా విన్యాసాలు) నిర్వహణ పై శుక్రవారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సెక్రటరీ శ్రీమతి డి. హరిచందన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో కలిసి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాక్ డ్రిల్ నిర్వహణ




ఏర్పాట్లపై సమీక్షిస్తూ నల్గొండ జిల్లా ప్రమాదాల మాక్ డ్రిల్ కు ఎంపికైందని, ఈనెల 18న నిర్వహించే మాక్ డ్రిల్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చెప్పారు. కాగా ఈ విన్యాసాల సమయంలో సమర్థవంతమైన సమన్వయం, సకాలంలో స్పందన ఉండేలా అన్ని శాఖలు, జిల్లా యంత్రాంగాలు పని చేయవలసిన అవసరం ఉంటుంది. వివిధ శాఖలు మరియు అత్యవసర సేవల సంస్థలు విపత్తులను ఎంతవరకు ఎదుర్కోగలవో పరీక్షించడానికి ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించబ డతా యి. ఫైర్ సర్వీసెస్ డి.జి. విక్రమ్ సింగ్ మాన్ ,చీణహీూ లీడ్ కన్సల్టెం ట్ మేజర్ జనరల్ సుధీర్ బెహ్లా (రి టైర్డ్), జిల్లా నుండి అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, జిల్లా అగ్నిమాపక శాఖ అ ధికారి సందేశ్, ఇతర అధికారులు హాజరయ్యారు.

# హెల్మెట్ అవగాహన ర్యాలీ



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్ సేఫ్టీ వీక్ కార్య క్రమం ఘనంగా జరిగింది. హెల్మెట్ ధరిం చడం ప్రాణాలను కాపాడే బాధ్యత అనే నినాదంతో శివాజీ నగర్ నుండి క్లాక్ టవర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. టాటా ఏఐజీ ఆఫీస్ వద్ద ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీపీ లక్ష్మ య్య రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల పాటించడంపై ప్ర జలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ ఏఎస్ఎం గొ ట్టిపర్తి యాదగిరి, మోటార్ నల్ల శేఖర్, మేడి విద్యాసాగర్, బండా అనంత్ రెడ్డి, రాసాల రామస్వా మి, పగిల్ల శంకర్, వంశీ, ప్రొద్యూస ర్లు అయితగోని సత్యనారాయణ, దాసరి అనిల్, అమ్మ ఫౌండేషన్ రే ఖ, సురేష్ తదితరులు పాల్గొన్నా రు.

# గంజాయి సేవించినా విక్రయించినా కఠిన చర్యలు

## నల్లగొండ డిఎస్పి కె.శివరాం రెడ్డి




**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్ :** అక్రమంగా గంజాయి రవాణా చే స్తున్న ఐదుగురు నిందితులను అ రెస్టు చేసి, వారి వద్ద నుండి సుమా రు రూ.లక్ష విలువగల 2.2 కిలోల గంజాయి, 2 కత్తులు, 3 సెల్ఫోన్లు, ఒక బైక్ను స్వాధీనం చేసుకున్నామని నల్లగొండ డిఎస్పి కె.శివరాం రెడ్డి వెల్లడిం చారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలన నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేతృత్వంలో జిల్లాను డ్రగ్స్ రహితంగా మార్చేందుకు మిషన్ పరివర్తన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలి పారు. చండూర్ సీఐ పర్యవేక్షణలో ఈ నెల 14న సాయంత్రం పట్టణం లోని జీ.ఎల్ గార్డెన్ వెనుక వేప చెట్టు కింద ఐదుగురు వ్యక్తులు గంజాయి పంచుకుంటున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు, కనగల్ ఎస్.ఐ కే.రాజీవ్ రెడ్డి తన సిబ్బందితో కలిసి జీ. ఎల్ గార్డెన్ దగ్గర వేప చెట్టు వద్ద తనిఖీ నిర్వహించారు. అక్కడ ఐదుగురు వ్యక్తులు మోటార్సైకిల్తో ఉండి

గంజాయి పంపిణీ చేస్తుండగా వారిని పట్టుకుని విచారించగా, బొడ్డు చందు, కానుగు సాయిరామ్, జిల్లా చందు, చాడ క్రాంతికుమార్, బొమ్మర గోని అంజి అలియాస్ నిరంజన్గా గుర్తించినట్లు తెలిపారు. వీరు గత మూడు నెలల నుండి గంజాయి వ్యాపారం చేస్తున్నామని, హైదరాబాద్ ధూల్పేట్లో మన్నీ అనే మహిళ నుండి కొనుగోలు చేసి వాడుకుంటున్నా మని విచారణలో తేలిందన్నారు. ఈ గంజాయి కేసును చండూర్ సిఐ టి.రాము పర్యవేక్షణలో చేధించిన కనగల్ ఎస్.ఐ కే.రాజీవ్ రెడ్డి, సిబ్బంది రమేశ్, సురేష్, విజయ శేఖర్, రవీందర్ రెడ్డి, వెంకన్న, వీరయ్య, వెంకట్ రెడ్డి, గోపిని డిఎస్పి అభినందించారు.

# బాల సాహిత్యంలో విశిష్ట కృషి చేసిన ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్ :** తెలంగాణ సారస్వత పరిషత్ హైద రాబాద్ ఇటీవల ప్రదానం చేసిన బాల సాహితి మిత్ర పురస్కారాన్ని సంయుక్తంగా అందుకున్న పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ పొట్టబ త్తుల రామకృష్ణల ను సృజన సాహితీ ఆధ్వర్యంలో స్థానిక కృతంగా రెస్టారెంట్లో ఘనంగా సన్మానించారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ సాగర్ల సత్తయ్య మాట్లాడుతూ వట్టిమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా ఉన్న సమ యంలో విద్యార్థులతో స్మృతుల రచనలు చేయించి, బాల సాహి త్యంలో నిలిచిపోయే రచ నలు అందించారని కొనియాడారు. ముఖ్యఅతిథి డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ రెక్క విప్పిన బాల్యం, జర్నీ, బాలల కథల బండి వంటి పుస్తకాలను వీరి సంపాదకత్వంలో వెలువరించి ఉపా ధ్యాయులకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈనాటి బాల రచయితలే భవిష్యత్ కవులు, రచయితలుగా ఎదుగుతారని తెలిపారు. కార్యక్ర మంలో మాదగాని శంకరయ్య, శీ లం భద్రయ్య, పెందోటి సో ము,దాసోజు శ్రీనివాస్ తదితరులు దాసరి శ్రీరాములు, ధరావత్ సూర్య ప్రకాష్, చేపూరి మధుబాబు, శీలం మధుసూదన్, బిఆర్. రాజు, బండారు శంకర్, జిల్లా మహేందర్ పాల్గొన్నారు.

# చెన్నై ప్లేఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టం

## మార్ష్ మెరుపులతో జెయింట్స్‌కు ఘన విజయం

## కార్తీక్ పోరాటం వృథా



లక్నో: హ్యాట్రిక్ విజయాలతో అనూహ్యంగా ప్లేఆఫ్స్ రేసులోకి వచ్చిన చెన్నై సూపర్ కింగ్స్‌కు లక్నో సూపర్‌జెయింట్స్ షాకిచ్చింది. ఇప్పటికే ప్లేఆఫ్స్ నుంచి వైదొలిగిన ఆ జట్టు.. శుక్రవారం లక్నోలో పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో సీఎస్‌కేను 7 వికెట్ల తేడాతో ఓడించడమే గాక పోతూపోతూ చెన్నై ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసింది. మిచెల్ మార్ష్ (38 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్స్‌లతో 90) విధ్వంసకర ఇన్నింగ్స్‌తో ప్రత్యర్థి నిర్దేశించిన 188 పరుగుల ఛేదనను ఆ జట్టు 16.4 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి ఊదేసింది. మొదట కార్తీక్ శర్మ (42 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 71) మెరుపులకు తోడు ఆఖర్లో శివమ్ దూబె (16 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 32 నాటౌట్) రాణించడంతో చెన్నై 187/5 స్కోరు చేసింది. ఆకాశ్ సింగ్ (3/26) చెన్నైని కట్టడిచేశాడు.

### మార్ష్ మోత

లక్ష్యం మరీ సులువైనదేమీ కాకపోయినా మార్ష్ దంచుడుతో లక్నోకు ఛేదన నల్లేరుపై నడకే అయింది. దొరికిన బంతిని దొరికినట్టుగా బాదిన ఈ ఆసీస్ హార్డ్ హిట్టర్.. ఇంగ్లిస్ (36) అండగా చెన్నై బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు. ఫస్ట్ ఓవర్లో రెండు బౌండరీలతో పరుగుల వేటకు శ్రీకారం చుట్టిన అతడి జోరు.. ఇన్నింగ్స్ ఆసాంతం ఎక్కడా తగ్గలేదు. అన్షుల్ వేసిన ఐదో ఓవర్లో అయితే విధ్వంసాన్ని తారాస్థాయికి చేర్చుతూ వరుసగా నాలుగు సిక్స్‌లు, ఓ బౌండరీతో 28 రన్స్ పిండుకున్నాడు. ఆ తర్వాత బాధితుడు స్పెన్సర్ జాన్సన్. ఆరో ఓవర్లో రెండు బౌండరీలు, సిక్స్‌తో అతడిని శిక్షించడంతో పవర్ ప్లేలోనే జెయింట్స్ వికెట్లేమీ నష్టపోకుండా 86 పరుగులు చేసింది. 21 బంతుల్లోనే ఫిఫ్టీ మార్కును అందుకున్న మార్ష్.. అదే దూకుడును కొనసాగించడంతో ఇన్నింగ్స్ అర్ధ భాగానికే లక్నో 124/0తో తిరుగులేని స్థితిలో నిలిచింది. కానీ ముకేశ్ 12వ ఓవర్లో ఇంగ్లిస్‌తో పాటు మార్ష్‌నూ ఔట్ చేయడంతో చెన్నై ఊపిరి పీల్చుకుంది. బౌండరీతో 90లలోకి వచ్చిన మార్ష్.. దురదృష్టవశాత్తూ రనౌట్‌గా వెనుదిరిగి సెంచరీని కోల్పోయాడు. ఓపెనర్ల నిష్క్రమణ అనంతరం లక్నో స్కోరు వేగం తగ్గినా నికోలస్ పూరన్ (26 నాటౌట్) అన్షుల్ 17వ ఓవర్లో నాలుగు సిక్సర్లతో లాంఛనాన్ని పూర్తిచేశాడు.

### కార్తీక్ మెరిసినా..

ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన ఆకాశ్ వరుస ఓవర్లలో విజృంభించి సీఎస్‌కే టాపార్డర్‌ను దెబ్బతీయడంతో పవర్‌ప్లేలోనే ఆ జట్టు తడబాటుకు గురైంది. తొలి ఓవర్లోనే మూడు బౌండరీలు కొట్టి ఊపుమీద కనిపించిన శాంసన్ (20)తో పాటు కెప్టెన్ రుతురాజ్ (13) ఆకాశ్ ఉచ్చులో చిక్కుకోవడంతో ఆరు ఓవర్లకు సీఎస్‌కే స్కోరు 37/2 మాత్రమే. గత మ్యాచ్‌లో మెరుపు ఆటతో రెచ్చిపోయిన ఉర్విల్ (7) కూడా ఆకాశ్ 8వ ఓవర్లో మార్ష్ చేతికి చిక్కడంతో చెన్నై మూడో వికెట్ కోల్పోయింది. ఈ దశలో బ్రెవిస్ (25)తో కలిసి కార్తీక్ జట్టును ఆదుకున్నాడు. ఆరంభంలో పరిస్థితులకు తగ్గట్టుగా ఆచితూచి ఆడిన ఈ కుర్రాడు.. కుదురుకున్నాక బ్యాట్ ఝుళిపించడంతో సీఎస్‌కే స్కోరువేగం పెరిగింది. 10 ఓవర్లు ముగిసేసరికి 71/3తో ఉన్న ఆ జట్టు.. ఆ తర్వాత 6 ఓవర్లలో 71 రన్స్ రాబట్టింది. ప్రిన్స్ 13వ ఓవర్లో రెండు సిక్స్‌లతో జోరుపెంచిన కార్తీక్.. షమీ విసిరిన 15వ ఓవర్లో కవర్స్ మీదుగా సిక్స్ కొట్టి ఈ సీజన్‌లో రెండో అర్ధశతకాన్ని నమోదుచేశాడు. కానీ అదే ఓవర్లో షమీ.. బ్రెవిస్‌ను ఔట్ చేయడంతో 70 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. షాబాజ్ వేసిన 16వ ఓవర్లో 6, 4, 4 బాదిన కార్తీక్.. ఆఖరి బంతికి మార్క్రమ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఈ దశలో లక్నో పేసర్లు కట్టడిచేయడంతో చెన్నై 160 పరుగుల మార్కునైనా దాటుతుందా? అనిపించింది. కానీ ప్రిన్స్ ఆఖరి ఓవర్లో దూబె.. 6, 4, 4, 6తో రెచ్చిపోయి తన జట్టుకు అదిరిపోయే ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు.

### సంక్షిప్త స్కోర్లు

చెన్నై: 20 ఓవర్లకు 187/5 (కార్తీక్ 71, దూబె 32నాటౌట్, ఆకాశ్ 3/26, షమీ 1/41);

లక్నో: 16.4 ఓవర్లకు 188/3 (మార్ష్ 90, ఇంగ్లిస్ 36, ముకేశ్ 1/24, జాన్సన్ 1/39)

# అర్ష్‌దీప్ సింగ్‌పై నిషేధం విధించాలి

### టీమిండియా మాజీ స్పిన్నర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్




జాతి వివక్ష వ్యాఖ్యలు చేసిన పంజాబ్ కింగ్స్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌పై నిషేధం విధించాలని టీమిండియా మాజీ స్పిన్నర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్ డిమాండ్ చేశాడు. ఈ సీజన్ మొత్తం ఆడకుండా చేయాలని బీసీసీఐని కోరాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు పంజాబ్ కింగ్స్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ షేర్ చేసిన ఓ వీడియో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ వీడియోలో తిలక్ వర్మను అర్ష్‌దీప్ సింగ్ కర్రోడా అని సంభోదించాడు. 'అరే ఓ కర్రోడా.. సన్‌స్క్రీన్ రాశావా?'అని అడిగాడు. అంతటితో ఆగకుండగా.. నమన్ ధీర్‌ను అందగాడని అభివర్ణించాడు. ఈ వీడియో నెట్టింట తీవ్ర దుమారం రేపింది. కొందరు ఈ వీడియోను సరదాగా తీసుకొన్న మరికొందరు మాత్రం జాతి వివక్ష వ్యాఖ్యలుగా పేర్కొంటూ అర్ష్‌దీప్ సింగ్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఎక్స్ వేదికగా స్పందించిన శివరామకృష్ణన్.. అర్ష్‌దీప్ సింగ్‌పై నిషేధం విధించాలని బీసీసీఐని డిమాండ్ చేశాడు. ఇలాంటి ఘటనలను డ్రెస్సింగ్ రూమ్ జోక్స్‌గా కొట్టిపారేస్తే ఇలాంటి సమస్యలు ఎక్కువ అవుతాయని అభిప్రాయపడ్డాడు.' తిలక్ వర్మ కెరీర్ ఆరంభంలో ఉంది. కాబట్టి ఈ జాతి వివక్ష వ్యాఖ్యలపై స్పందించడు. కానీ బీసీసీఐ.. ఈ వీడియో ప్రూఫ్‌తో అర్ష్‌దీప్ సింగ్‌పై చర్యలు తీసుకోవచ్చు. ఇది ఏ మాత్రం ఆట కాదు.. ఇదో వృత్తి. జాతి వివక్ష గురించి చెబితే నన్ను ఎవరూ నమ్మలేదు. ప్రతీ ఒక్కరు నన్ను తిట్టడంతో పాటు ట్రోల్ చేశారు. అర్ష్‌దీప్ సింగ్‌ను ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లు ఆడకుండా నిషేధం విధించాలి. నేను మరోసారి ట్రోలింగ్ గురువుతానని తెలుసు. బీసీసీఐ చర్యలు తీసుకుంటుందంటే.. నా పట్ల జాతి వివక్ష వ్యాఖ్యలు చేసి వారి పేర్లు చెబుతాను. వారిపై బీసీసీఐ చర్యలు తీసుకుంటుందా? 'అని శివమరామకృష్ణ వరుస ట్వీట్స్ చేశాడు. ఈ ఘటన బీసీసీఐని ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టింది. ఈ సీజన్ ప్రారంభానికి ముందే ఫ్రాంచైజీలకు ఆఫ్ ఫీల్డ్‌లో ఆటగాళ్ల ప్రవర్తనకు సంబంధించి ఏడు గైడ్‌లైన్స్‌ను బీసీసీఐ జారి చేసింది. ఈ క్రమంలో అర్ష్‌దీప్ సింగ్‌పై చర్యలు తీసుకుంటారా? లేక చూసి చూనట్లు వదిలేస్తారా? అనేది తీవ్ర చర్చనీయాంశమైంది.




# బీసీసీఐ రూల్స్‌లో ఊహించని ట్విస్ట్!

ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్‌కు చేరుకుంది. మే 24తో లీగ్ దశ మ్యాచ్‌లు ముగియనుండగా.. మే 26 నుంచి ప్లేఆఫ్స్ సమరం మొదలవుతుంది. అయితే ఈ కీలక మ్యాచ్‌లకు వర్షం ముప్పు పొంచి ఉండటంతో క్రికెట్ అభిమానుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ప్లేఆఫ్ మ్యాచ్‌లకు సంబంధించి బీసీసీఐ రూపొందించిన ప్రత్యేక నిబంధనల గురించి తెలుసుకుందాం. సాధారణంగా నాకౌట్ మ్యాచ్‌లన్నింటికీ రిజర్వ్ డే ఉంటుందని అందరూ భావిస్తారు. కానీ బీసీసీఐ నిబంధనల ప్రకారం క్వాలిఫయర్-1, ఎలిమినేటర్, క్వాలిఫయర్-2 మ్యాచ్‌లకు రిజర్వ్ డేలు లేవు. కేవలం ఫైనల్ మ్యాచ్‌కు మాత్రమే రిజర్వ్ డే కేటాయించబడింది. అంటే మొదటి మూడు నాకౌట్ మ్యాచ్‌లను ఏ రోజున నిర్ణయించారో అదే రోజున ఫలితాన్ని తేల్చాల్సి ఉంటుంది. వర్షం పడితే ఆటను పూర్తి చేయడానికి లీగ్ మ్యాచ్‌ల కంటే అదనంగా 120 నిమిషాల సమయం కేటాయిస్తారు. ఒకవేళ ప్లేఆఫ్ మ్యాచ్ జరిగే రోజున వర్షం కురిస్తే అంపైర్లు మొదట 20 ఓవర్ల పూర్తి మ్యాచ్ నిర్వహించడానికి ప్రయత్నిస్తారు. అది సాధ్యం కాకపోతే ఓవర్లను తగ్గిస్తూ వచ్చి కనీసం 5 ఓవర్ల చొప్పున మ్యాచ్ జరిగేలా చూస్తారు. ఒకవేళ 5 ఓవర్ల మ్యాచ్ కూడా జరగని పక్షంలో కనీసం ఫలితం కోసం సూపర్ ఓవర్ నిర్వహించే అవకాశం ఉందో లేదో పరిశీలిస్తారు. మైదానం పరిస్థితి సహకరిస్తే సూపర్ ఓవర్ ద్వారా విజేతను నిర్ణయిస్తారు. అదనపు సమయం తర్వాత కూడా వర్షం తగ్గకపోతే లేదా సూపర్ ఓవర్ కూడా నిర్వహించే అవకాశం లేకపోతే, బీసీసీఐ నిబంధనల ప్రకారం లీగ్ దశలో సాధించిన పాయింట్ల పట్టిక కీలకంగా మారుతుంది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఉదాహరణకు, క్వాలిఫైయర్-1లో మొదటి, రెండో స్థానాల్లోని జట్ల మధ్య మ్యాచ్ వర్షం వల్ల రద్దయితే, టేబుల్ టాపర్‌గా ఉన్న జట్టును నేరుగా ఫైనల్‌కు పంపిస్తారు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. మిగిలిన మ్యాచ్‌లతో పోలిస్తే ఫైనల్‌కు రూల్స్ కాస్త సరళంగా ఉంటాయి. ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉన్నందున నిర్ణీత రోజున వర్షం వస్తే మరుసటి రోజు ఆటను కొనసాగిస్తారు. ఒకవేళ ఫైనల్ రోజున మ్యాచ్ సగం జరిగాక ఆగిపోతే.. రిజర్వ్ డే నాడు అక్కడి నుంచే ఆట ప్రారంభమవుతుంది. రిజర్వ్ డే నాడు కూడా వర్షం కారణంగా కనీసం 5 ఓవర్ల ఆట లేదా సూపర్ ఓవర్ సాధ్యపడకపోతే, అప్పుడు లీగ్ దశలో పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్‌లో ఉన్న జట్టును ఐపీఎల్ 2026 ఛాంపియన్‌గా ప్రకటిస్తారు.

# బుమ్రా సారథ్యంలో అరుదైన మైలురాయి!




ఐపీఎల్ 2026 సీజన్‌లో ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ ఒక విలక్షణమైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. గురువారం ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాస్ వేయడానికి రావడంతో ఈ అరుదైన ఘనత సాధ్యమైంది. రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా వెన్నునొప్పి కారణంగా ఈ మ్యాచ్‌కు దూరం కాగా, స్టాండ్-ఇన్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వ్యక్తిగత కారణాల వల్ల అందుబాటులో లేడు. దీనితో బుమ్రా తన ఐపీఎల్ కెరీర్‌లో తొలిసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. ఒకే సీజన్‌లో ముగ్గురు వేర్వేరు భారతీయ ఆటగాళ్లు (హార్దిక్, సూర్య, బుమ్రా) కెప్టెన్లుగా వ్యవహరించడం ఐపీఎల్ చరిత్రలోనే ఇదే మొదటిసారి. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో ముగ్గురు కెప్టెన్లను మార్చిన ఐదో జట్టుగా ముంబై నిలిచింది. గతంలో 2008లో ముంబై తరపున హర్భజన్ సింగ్, షాన్ పొల్లాక్, సచిన్ టెండూల్కర్ కెప్టెన్లుగా ఉండగా, ఆ తర్వాత పుణే వారియర్స్ ఇండియా (2013), సన్ రైజర్స్ హైదరాబాద్ (2021), పంజాబ్ కింగ్స్ (2024) ఈ జాబితాలో చేరాయి. అయితే పైన పేర్కొన్న జట్లన్నీ భారతీయులు ఇంకా విదేశీ ఆటగాళ్ల కలయికతో కెప్టెన్లను మార్చగా, ముంబై ఇండియన్స్ మాత్రం ఈసారి ముగ్గురు భారతీయులకే ఆ బాధ్యతలు అప్పగించి సరికొత్త ట్రెండ్ సెట్ చేసింది. వరుస గాయాలు, సీనియర్ల గైర్హాజరీ వల్ల ఈ పరిస్థితి తలెత్తినప్పటికీ, ఇది ముంబై టీమ్ లో ఉన్న లీడర్‌షిప్ డెప్త్‌ను తెలియజేస్తోంది. జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీ అరంగేట్రం కోసం చాలా కాలం వేచి చూడాల్సి వచ్చింది. ఏకంగా 156 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన తర్వాత ఆయనకు కెప్టెన్ అయ్యే అవకాశం దక్కింది. లీగ్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్న రెండో ఆటగాడిగా బుమ్రా నిలిచాడు. ఈ లిస్టులో రవీంద్ర జడేజా 200 మ్యాచ్‌లతో టాప్ లో ఉండగా, ఇప్పుడు బుమ్రా మనీష్ పాండే (153), అక్షర్ పటేల్ (148), కీరన్ పొలార్డ్ (137) వంటి దిగ్గజాలను వెనక్కి నెట్టాడు. టాస్ సమయంలో బుమ్రా ఒక చమత్కారమైన కామెంట్ కూడా చేశాడు. ముంబైకి కెప్టెన్ కాకముందే టీమిండియా టెస్ట్ టీమ్ కు కెప్టెన్ అవుతానని ఎప్పుడూ అనుకోలేదని నవ్వుతూ చెప్పిన మాటలు సోషల్ మీడియాలో హైలైట్ అవుతున్నాయి. ఈ 2026 సీజన్ ముంబై ఇండియన్స్ జట్టుకు అస్సలు కలిసి రావడం లేదు. వరుస ఓటములతో పాటు నాయకత్వ మార్పులు జట్టును ఇబ్బంది పెడుతున్నాయి. టీమ్ లోని కోర్ గ్రూప్ అలాగే ఉన్నా, కెప్టెన్సీలో స్థిరత్వం లేకపోవడం వల్ల మైదానంలో ప్లానింగ్ కష్టంగా మారుతోంది. అయితే ఈ క్లిష్ట పరిస్థితుల్లో కూడా బుమ్రా కెప్టెన్‌గా రావడంతో అభిమానుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ప్రధాన కోచ్ మాహేల జయవర్ధనే పర్యవేక్షణలో ఉన్న ఈ టీమ్, కనీసం మిగిలిన మ్యాచ్‌ల్లో గెలిచి తమ గౌరవాన్ని కాపాడుకోవాలని చూస్తోంది. ప్లేఆఫ్స్ రేసులో నుంచి ఔట్ అయినప్పటికీ, బుమ్రా లాంటి అగ్రెసివ్ బౌలర్ నాయకత్వంలో ముంబై కొత్త ఉత్సాహంతో ఆడుతుందనే అంచనాలు ఉన్నాయి.

# గాయంతో జేమీ ఓవర్టన్ అవుట్..

### యువ ఆల్రౌండర్ డియాన్ ఫారెస్టర్ రాక



ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుత 2026 సీజన్‌లో గాయాల సమస్యలతో సతమతమవుతోంది. ఈ క్రమంలోనే జట్టులో మరో కీలక మార్పు చోటుచేసుకుంది. ఈ సీజన్‌లో టీమ్ తరపున సెకండ్ హయ్యెస్ట్ వికెట్ టేకర్ గా ఉన్న ఇంగ్లాండ్ స్టార్ జేమీ ఓవర్టన్ కుడి తొడ గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ఓవర్టన్ స్థానంలో సౌతాఫ్రికాకు చెందిన యువ ఆల్రౌండర్ డియాన్ ఫారెస్టర్‌ను సీఎస్కే మేనేజ్మెంట్ గురువారం ఒప్పందం చేసుకుంది. ఫారెస్టర్‌ను రూ. 75 లక్షల బేస్ ప్రైస్ కింద ఐపీఎల్ బృందంలోకి చేర్చుకున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. 32 ఏళ్ల జేమీ ఓవర్టన్ ఈ సీజన్‌లో చెన్నై విజయాలో చాలా కీలక పాత్ర పోషించాడు. ఆడిన 10 మ్యాచ్‌ల్లో ఏకంగా 14 వికెట్లు తీయడమే కాకుండా బ్యాటింగ్‌లో కూడా 136 పరుగులు చేశాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో 45 యావరేజ్ తో వెయ్యికి పైగా పరుగులు చేసిన రికార్డు అతనికి ఉంది. టీ20ల్లో 140కి పైగా స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేయగలడు. మే 11న లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 3/36 వికెట్లతో చెలరేగి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా అందుకున్నాడు. అయితే గాయం తీవ్రత పెరగడంతో తదుపరి చికిత్స కోసం ఓవర్టన్ తన స్వదేశమైన ఇంగ్లాండ్‌కు బయలుదేరాడు. ఒక మంచి ఫామ్ లో ఉన్న ఆల్రౌండర్ ను కోల్పోవడం సీఎస్కే కు తీరని లోటు అని చెప్పవచ్చు. ఓవర్టన్ ప్లేస్‌లో వస్తున్న డియాన్ ఫారెస్టర్ ఈ ఏడాది మార్చిలోనే న్యూజిలాండ్‌పై సౌతాఫ్రికా తరపున ఇంటర్నేషనల్ డెబ్యూ చేశాడు. ఇప్పటివరకు ఐదు అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 83 పరుగులు చేశాడు. రీసెంట్ గా పాకిస్తాన్ సూపర్ లీగ్ లో రావల్పిండిజ్ టీమ్ తరపున ఆడి తన ప్రతిభను చాటుకున్నాడు. ఫారెస్టర్ రాకతో చెన్నై టీమ్ మిడిల్ ఆర్డర్ లో బలం పెరుగుతుందని టీమ్ భావిస్తోంది. సౌతాఫ్రికా ప్లేయర్లు సాధారణంగా ఐపీఎల్ లో మంచి రికార్డు కలిగి ఉంటారు, అదే నమ్మకంతో మేనేజ్మెంట్ ఇతడిని ఎంపిక చేసింది. కొత్త కుర్రాడు సీఎస్కే ఎల్లో జెర్సీలో ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సీజన్ చెన్నై టీమ్ కు అస్సలు కలిసి రావడం లేదు. వరుసగా ఆటగాళ్లు గాయాల పాలవ్వడం కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కు పెద్ద తలనొప్పిగా మారింది. ఇప్పటికే మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ జట్టుకు దూరంగా ఉండగా, టాప్ ఆర్డర్ బ్యాటర్ ఆయుష్ మ్హాత్రే, ఫాస్ట్ బౌలర్ ఖలీల్ అహ్మద్ కూడా గాయాల వల్ల మధ్యలోనే వెనుదిరిగారు. అంతకుముందు రామకృష్ణ ఘోష్ గాయపడటంతో కర్ణాటక ఆల్రౌండర్ మెక్నీల్ నొరోన్హా కూడా జట్టులో చేరాడు. ఇలా ప్రతిసారి ఎవరో ఒకరు తప్పుకోవడంతో టీమ్ కాంబినేషన్ దెబ్బతింటోంది. మే 15న లక్నోలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌లో చెన్నై ఎలాంటి వ్యూహంతో బరిలోకి దిగుతుందో వేచి చూడాలి. ప్లేఆఫ్స్ రేసులో ఉండాలంటే ఈ మ్యాచ్ చెన్నైకి చాలా కీలకం.

# పర్సెంటేజీ విధానంపై 15మందితో కమిటీ

## ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం




సింగిల్ స్క్రీన్ థియేటర్ యాజమాన్యాలు, నిర్మాతలకీ మధ్య సినిమాల ప్రదర్శనల విషయంలో వివాదం నెలకొన్న క్రమంలో ఓ అంగీకారానికి వచ్చారు. దీనిపై వాణిజ్య మండలి అధ్యక్షుడు డి.సురేశ్‌బాబు ఆధ్వర్యంలో శుక్రవారం థియేటర్ యాజమాన్యాలు, నిర్మాతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. పర్సంటేజీ విధానంపై కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. 15 మందితో కమిటీ వేయనున్నట్లు వెల్లడించింది. ఈ కమిటీ రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. దీనిపై సి.కల్యాణ్ మాట్లాడుతూ.. రెండు నెలల్లో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. సినిమాల విడుదలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టంచేశారు. కమిటీలో ఐదుగురు నిర్మాతలు, ఐదుగురు ఎగ్జిబిటర్లు, ఐదుగురు డిస్ట్రిబ్యూటర్లు ఉంటారని ఆయన తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో నిర్మాతలు అల్లు అరవింద్, చదలవాడ శ్రీనివాసరావు, సుప్రియ యార్లగడ్డ, రవి కిషోర్, మైత్రీ రవి, సి.కల్యాణ్, దిల్ రాజు, రాధా మోహన్, చెరుకూరి సుధాకర్, భోగవల్లి బాపినీడు, సాహు గారపాటి, సతీష్ కిలారు, నాగవంశీ, ఎస్ కె ఎన్, రాజేష్ దండా, ధీరజ్ మొగిలినేని దాదాపు 50 మంది నిర్మాతలు పాల్గొన్నారు. ఎగ్జిబిటర్స్ తరపున విజయేందర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు హాజరయ్యారు.

# పెద్ది ప్రమోషన్లలో కొత్త ఎమోషన్

## బుచ్చిబాబును లాంగ్ డ్రైవ్ తీసుకెళ్లిన రామ్‌చరణ్

రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది' విడుదలకు సిద్ధమవుతోంది. జూన్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, చిత్ర యూనిట్ ప్రమోషన్ల స్పీడ్ పెంచింది. సినిమాపై హైప్ క్రియేట్ చేసేందుకు సరికొత్తగా ప్లాన్ చేస్తోంది. తాజాగా హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు ప్రచారంలో భాగంగా ఒక ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అయితే ఇది మామూలు ఇంటర్వ్యూలా కాకుండా, రామ్ చరణ్ స్వయంగా కారు డ్రైవ్ చేస్తూ బుచ్చిబాబును ఒక షికారుకి తీసుకెళ్లారు. ప్రయాణంలోనే వీరిద్దరూ సినిమా ముచ్చట్లను పంచుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ.. సినిమా పనులతో ఇంత బిజీగా ఉన్నప్పటికీ, నన్ను ఇలా లాంగ్ డ్రైవ్‌కు తీసుకువచ్చినందుకు థాంక్యూ చరణ్ సార్ అంటూ తన ఆనందాన్ని పంచుకున్నారు. దానికి చరణ్ స్పందిస్తూ.. 'అదంతా సరే కానీ, మన 'పెద్ది' సినిమా ఎప్పుడు వస్తుందో ప్రేక్షకులకు కచ్చితంగా చెప్పు' అని నవ్వుతూ అడిగారు. దీంతో వీరిద్దరూ కలిసి జూన్ 4న 'పెద్ది' సినిమా థియేటర్లలోకి వస్తోందని అధికారికంగా ప్రకటించారు. భారీ అంచనాలతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులందరూ థియేటర్లలో చూసి ఎంజాయ్ చేయాలని రామ్ చరణ్, బుచ్చిబాబు కోరారు





# రాశీ ఖన్నా స్టైలిష్ ఫోటోలు వైరల్!

వేసవి భానుడు భగభగమంటున్న వేళ, తన స్టైలిష్ లుక్స్‌తో కూల్ మెసేజ్ ఇస్తోంది టాలీవుడ్ బ్యూటీ రాశీ ఖన్నా. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. వేసవి తాపానికి పాస్టెల్ రంగులే కరెక్ట్ అంటూ ఆమె చేసిన ఫోటోషూట్ అభిమానులను కట్టిపడేస్తోంది. అటు గ్లామర్, ఇటు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ లేటెస్ట్ ఫ్యాషన్ విశేషాలు మీకోసం.. రాశీ ఖన్నా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన ఈ ఫోటోలు చూస్తుంటే వేసవిలో కూడా కొత్త ఉత్సాహం వస్తోంది. "ఈ సమ్మర్ హీట్‌కు పాస్టెల్ రంగులే మేలు" అంటూ ఆమె యెల్లో కలర్ దుస్తుల్లో మెరిసిపోయింది. లేత పసుపు రంగు వన్-షోల్డర్ కో-ఆర్డ్ సెట్‌లో రాశీ చాలా గ్లామరస్‌గా కనిపిస్తోంది. ఇక ఈ డ్రెస్ డిజైన్ ఆమె అందాన్ని మరింత ఎలివేట్ చేస్తోంది. ఈ ఫోటోషూట్ కోసం రాశీ ధరించిన డ్రెస్ 'డిమ్ బై గాబ్రియెల్లా' అనే ప్రముఖ లగ్జరీ బ్రాండ్‌కు చెందింది. దీనిని సుకృతి గ్రోవర్ స్టైలింగ్ చేశారు. ఇక ఈ డ్రెస్ బాడీ సూట్ టాప్ మరియు లూజ్ ప్యాంట్ మోడల్‌లో ఉండి చాలా కంఫర్టబుల్‌గా కనిపిస్తోంది. ఇక దీనికి జతగా ఆమె వేసుకున్న గోల్డెన్ బ్యాంగిల్స్ మరియు ఇయర్ రింగ్స్ ఆమె లుక్‌కు రాజసం తెచ్చిపెట్టాయి.

# మెగాఫోన్ పట్టిన రామ్ పోతినేని




టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అభిమానులకు అదిరిపోయే బర్త్ డే సర్ప్రైజ్ ఇచ్చారు. ఇన్నాళ్లూ తన నటనతో, డ్యాన్స్‌తో వెండితెరపై మ్యాజిక్ చేసిన రామ్, ఇప్పుడు సరికొత్త అవతారంలోకి మారబోతున్నారు. తన 23వ చిత్రం ద్వారా రామ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. ఈ వార్త ఇప్పుడు ఫిల్మ్ నగర్ వర్గాల్లో సంచలనంగా మారింది. ఎవరూ ఊహించని విధంగా ఒక ఉత్కంఠభరితమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌తో రామ్ తన దర్శకత్వ ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'వీర' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ అత్యంత ఆసక్తికరంగా ఉంది. 'ది స్టోరీ ఆఫ్ ఏ లోన్ వోల్ఫ్' అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ పోస్టర్ చూస్తుంటే, రామ్ ఒక ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారని స్పష్టమవుతోంది. ఈ సినిమా కోసం రామ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన సొంత నిర్మాణ సంస్థ అయిన 'స్రవంతి మూవీస్' ఉండగానే, ప్రత్యేకంగా 'రాపో సినిమాటిక్స్' అనే కొత్త ప్రొడక్షన్ హౌస్‌ను ప్రారంభించారు. తన కలల ప్రాజెక్ట్‌ను రామ్ సోదరుడు కృష్ణ పోతినేని ఈ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకం గా నిర్మించనున్నారు. దర్శకుడిగా తన నిర్ణయం గురించి రామ్ స్పందిస్తూ.. 'ఇన్నాళ్లు వాళ్ల కథల్లో నా ముఖం చూశారు.. ఈ కథలో నా గొంతు వింటారు' అంటూ పవర్ ఫుల్ కోట్‌ను షేర్ చేశారు. తనలోని మరో కోణాన్ని ఆవిష్కరించేందుకు రామ్ పూర్తి స్థాయిలో సిద్ధమైనట్లు ఈ మాటలు చెబుతున్నాయి. భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.

# పల్లెటూరి ప్రేమకథ దూరదర్శిని

ప్రస్తుత కాలంలో సినిమా విజయాన్ని బడ్జెట్ నిర్ణయించడం లేదు, కేవలం కంటెంట్ మాత్రమే శాసిస్తోంది. బలమైన కథాంశంతో వస్తున్న చిన్న చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తూ సంచలనం సృష్టిస్తున్నాయి. సరిగ్గా అదే బాటలో, కేవలం కథనే నమ్ముకుని ఈ వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'దూరదర్శిని'. టైటిల్‌తోనే సగటు ప్రేక్షకుడిలో పాత జ్ఞాపకాలను తట్టిలేపిన ఈ సినిమా, థియేటర్లలో సందడి చేస్తోంది. చిత్ర కథ మట్టపర్రు అనే పచ్చని పల్లెటూరి చుట్టూ తిరుగుతుంది. ఊరిలో కుల రాజకీయాలు, అంతరాలు ఉన్నప్పటికీ.. హరి (సువీక్షిత్), వాణి (గీతికా రతన్) చిన్నప్పటి నుండి ఒకరినొకరు ఇష్టపడతారు. ప్రతి శుక్రవారం దూరదర్శినిలో వచ్చే చిత్రలహరిని చూడటానికి వెళ్లే క్రమంలో వీరి మధ్య ప్రేమ చిగురిస్తుంది. అయితే, ఊరిలో పలుకుబడి ఉన్న వ్యక్తి, వాణి అన్నయ్య అయిన పరశురామ్‌తో హరికి గొడవ జరగడంతో వీరి ప్రేమాయణం మలుపు తిరుగుతుంది. పేదవాడైన హరి, పెత్తందారీ కుటుంబానికి చెందిన వాణిని ఎలా దక్కించుకున్నాడు? వీరి ప్రేమ కథకు కుల సమీకరణాలు ఎలా అడ్డంకిగా మారాయి? అనేదే ఈ సినిమా ఇతివృత్తం. ఒర్శకుడు కార్తికేయ 1990ల నాటి గ్రామీణ వాతావరణాన్ని, అప్పటి మనుషుల భావోద్వేగాలను అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించారు. ముఖ్యంగా 'దూరదర్శిని' అనేది కేవలం టైటిల్ మాత్రమే కాకుండా, కథలో ఒక కీలక పాత్రలా సాగుతుంది. ప్రథమార్ధంలో హీరో హీరోయిన్ల మధ్య సాగే సన్నివేశాలు నెమ్మదిగా సాగినప్పటికీ, పల్లెటూరి అందాలు, అల్లరి చిల్లర కామెడీ ప్రేక్షకులను అలరిస్తాయి. విరామ సమయానికి కథలో వేగం పుంజుకుంటుంది. ద్వితీయార్థంలో కుల వివక్ష వల్ల కలిగే పరిణామాలు, భావోద్వేగపూరితమైన సన్నివేశాలు సినిమాను నిలబెట్టాయి. ÷–లకైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది.నూతన నటీనటులైన సువీక్షిత్, గీతికలు తమ నటనతో ఆకట్టుకున్నారు. తొలి చిత్రమే అయినా ఎంతో పరిణతితో నటించి పాత్రలకు ప్రాణం పోశారు. ఇక హీరో స్నేహితులుగా నటించిన భద్ర, బలరామ్ గ్యాంగ్ పండించిన కామెడీ అక్కడక్కడా నవ్వులు పూయిస్తుంది. విలనిజం పండించిన పరశురాం తన గంభీరమైన నటనతో మెప్పించారు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA